1 St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 329 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 27 నవంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 329 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 27 November 2025 PAGES : 8 PRICE : 3/-

## నోటి దూల మళ్లీ మొదలైంది.. సజ్జల జైలుకు వెళ్లడం ఖాయం: బుద్దా వెంకన్న

వైసీపీ నేత సజ్జలపై టీడీపీ నేత బుద్దా వెంకన్న ఫైర్
వైసీపీలో సజ్జల ఓ శకుని, శూర్పణఖ అంటూ ఘాటు విమర్శలు
చంద్రబాబుపై కేసులున్నాయనడంపై తీవ్ర ఆగ్రహం
11 సీట్లతో ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పారని వ్యాఖ్య



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 26)
వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సజ్జల మళ్లీ నోటి దూల మొదలుపెట్టారని, వైసీపీలో ఆయనొక శకుని, శూర్పణఖ లాంటి వారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబుపై కేసులున్నాయంటూ సజ్జల మాట్లాడటం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. విజయవాడలోని టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ -మిగతా 2లో

## శంకరగుప్తం డ్రెయిన్‌పై పవన్ దృష్టి.. అధికారులకు సున్నిత హెచ్చరిక



కేశనపల్లి కొబ్బరి రైతులతో పవన్ ముఖాముఖి
కోనసీమ కొబ్బరి రైతుల గొంతుకనవుతానని వ్యాఖ్య
సంక్రాంతి తర్వాత డ్రెయిన్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 26)
కోనసీమ కొబ్బరి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని, వారి గొంతుకనవుతానని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు. ఈరోజు కోనసీమ జిల్లాలో పర్యటించిన ఆయన, శంకరగుప్తం డ్రెయిన్ కారణంగా నష్టపోయిన కేశనపల్లి కొబ్బరి రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను ఓపికగా విన్నారు.కేవలం రూ.22 కోట్ల నిధులు ఇచ్చి హడావుడి చేసేందుకు తాను రాలేదని, సమస్యను మూలాల నుంచి పరిష్కరించేందుకు కృషి చేస్తానని పవన్ స్పష్టం చేశారు. -మిగతా 2లో

## విజన్ ఉంటే సరిపోదు.. దాన్ని అమలు చేయడం ముఖ్యం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 26)
ప్రజల గుండెల్లో అంబేడ్కర్ శాశ్వతంగా ఉండిపోతారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అమరావతిలో విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు.“విజన్ ఉంటే సరిపోదు.. దాన్ని అమలు చేయడం ముఖ్యం. నిరంతర శ్రమతోనే అనుకున్నది సాధించగలం. సరైన నిర్ణయాలు తీసుకుంటేనే ఏదైనా సాధ్యమవుతుంది. సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకుని ముందుకు వెళ్లాలి. చిన్న వయసులోనే నేను ఎమ్మెల్యే అయ్యాను. నాలుగో సారి సీఎంగా పనిచేస్తున్నాను. మాక్ అసెంబ్లీలో విద్యార్థులు చాలా బాగా మాట్లాడారు. విద్యార్థులు ఎక్కడా తడబడలేదు. బాధ్యత గుర్తుపెట్టుకునేలా.. స్ఫూర్తినిచ్చేలా మాక్ అసెంబ్లీ నిర్వహించారు” అని సీఎం కొనియాడారు.

# విద్యార్థులు రాజకీయాల్లోకి వచ్చి సమాజంలో మార్పు తీసుకురావాలి

హక్కులతోపాటు బాధ్యతలు కూడా గుర్తించి ముందుకు సాగాలన్న మంత్రి
వికసిత్ భారత్-2047లో భావిపౌరులంతా భాగస్వాములు కావాలని పిలుపు
తల్లిదండ్రులు కూడా తమవంతు బాధ్యతను నిర్వర్తించాలన్న లోకేశ్
భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా లోకేశ్ ప్రసంగం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 26)
విద్యార్థులు భవిష్యత్ రాజకీయాల్లో కీలకపాత్ర వహించి, సమాజంలో మార్పు తీసుకురావాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆకాంక్షించారు. భారత రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివస్) సందర్భంగా రాష్ట్ర శాసనసభ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి లోకేశ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు. అంతకుముందు విద్యార్థులచే నిర్వహించిన నమూనా అసెంబ్లీ కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... యువగళం పాదయాత్ర సమయంలో రాజ్యాంగ పుస్తకం పట్టుకుని తిరిగాను. పాదయాత్ర సమయంలో నన్ను అడ్డుకున్న పోలీసులకు ఆర్టికల్ 19లో పొందుపర్చిన రైట్ టు ఫ్రీడమ్ గురించి చెప్పాను. వారు అదంతా మాకు తెలీదు, ఎస్పీతో మాట్లాడమని చెప్పేవారు. పిల్లలకు చిన్నవయసులోనే రాజ్యాంగ హక్కులు, బాధ్యతల గురించి తెలియజేయాలని ఆనాడే నిర్ణయించుకున్నాను. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో నేను రాజకీయాల్లోకి వచ్చా. -మిగతా 2లో



## జగన్ మీడియాపై కేసు నమోదు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 26)
అసత్య కథనాలు ప్రసారం చేశారంటూ జగన్ మీడియాపై కేసు
పొన్నూరు ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యుడి ఫిర్యాదుతో చర్యలు
గుంటూరు జిల్లా పొన్నూరులో జగన్ మీడియా యాజమాన్యం మరియు ప్రతినిధులపై పోలీసులు కేసు నమోదు చేశారు. తమ పరువుకు భంగం కలిగేలా అసత్య కథనాలను ప్రచురించి, ప్రసారం చేశారంటూ వచ్చిన ఆరోపణలపై ఈ చర్య తీసుకున్నట్లు పొన్నూరు అర్బన్ సీఐ ఎల్. వీరానాయక్ తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.సీఐ వెల్లడించిన వివరాల ప్రకారం, పొన్నూరు పట్టణంలోని లింగేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యుడైన ఏలూరి చెన్నయ్య, జగన్ మీడియాపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రకాశం జిల్లా గిద్దలూరులోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన ఆభరణాల చోరీ కేసులో తనను నిందితుడిగా పేర్కొంటూ జగన్ పత్రిక, టీవీల్లో కథనాలు ప్రసారం చేశారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా, ఒంగోలు పోలీసులు తన ఇంట్లో సోదాలు చేసి వెండి, నగదు -మిగతా 2లో

## అలా ఉంటే కొన్ని పనులు జరగవు కాంగ్రెస్ నేతలకు థరూర్ కౌంటర్..

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 26)
ప్రధాన మంత్రి నరేంద్రమోదీని ప్రశంసిస్తూ కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ఇటీవల చేసిన వ్యాఖ్యలపై



సొంత పార్టీ నేతలు తీవ్ర విమర్శలు చేసిన విషయం తెలిసిందే. దానిపై థరూర్ పరోక్షంగా స్పందిస్తూ.. కాంగ్రెస్ నేతలకు చురకలు అంటించారు. ప్రతిఒక్కరూ ఎప్పుడూ ఒకే సిద్ధాంతాలను పాటిస్తూ కేంద్రానికి సహకరించకపోతే.. కొన్ని పనులు జరగవంటూ వ్యాఖ్యానించారు. సైద్ధాంతిక స్వచ్ఛత దేశాన్ని ముందుకు తీసుకువెళ్లదని.. సహకారమే ముందుకు తీసుకువెళ్తుందన్నారు. ఎవరు ఎన్నికైనా వారితో కలిసి పని చేయాలని.. చివరికి ప్రజలే గెలవాలి కానీ, -మిగతా 2లో

## గ్రామ సచివాలయ వ్యవస్థ నిర్మాణంపై అధ్యయనం



ఉద్యోగుల పదోన్నతులపై కూడా..
మార్చి నాటికి నివేదిక రూపొందించాలి
ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దిశానిర్దేశం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 26)
గ్రామ సచివాలయాల పనితీరు, వ్యవస్థ నిర్మాణంపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశించారు. సచివాలయ ఉద్యోగులను ఆయా శాఖలకు ఎలా అనుసంధానించాలనే అంశంపైనా కూలంకషంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని శాఖలను సమన్వయం చేసుకుని వచ్చే ఏడాది మార్చి నాటికి నివేదిక అందించాలన్నారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో -మిగతా 2లో



## నేను, సోనియా, రాహుల్ కలిసి ఆ సమస్యను పరిష్కరిస్తాం: మల్లికార్జున ఖర్గే

కర్ణాటక కాంగ్రెస్‌లో సీఎం పదవిపై సంక్షోభం
వివాదాన్ని అంగీకరించిన పార్టీ అధ్యక్షుడు ఖర్గే
త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని అధిష్ఠానం హామీ
డీకే శివకుమార్‌కు మద్దతుగా ఢిల్లీలో ఎమ్మెల్యేల మకాం
అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్ అన్న సీఎం సిద్ధరామయ్య

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 26)
కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవి చుట్టూ ముసురుకున్న వివాదాన్ని పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తొలిసారి బహిరంగంగా అంగీకరించారు. సీఎం సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య ఆధిపత్య పోరు నడుస్తోందని అంగీకరించిన ఆయన, ఈ సమస్యను -మిగతా 2లో

## సంవిధాన్ సదన్‌లో రాజ్యాంగ దినోత్సవం

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 26)



భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన తేదీకి గుర్తుగా ఏటా నవంబరు 26న 'జాతీయ రాజ్యాంగ దినోత్సవం'గానిర్వహిస్తున్నారు. ఇందులోభాగంగా బుధవారం సంవిధాన్ సదన్ (పాత పార్లమెంటు భవనం)లోని చారిత్రక సెంట్రల్ హాల్‌లో ఈ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నేతృత్వం వహించారు. ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ఉభయసభల్లో ప్రతిపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు. రాష్ట్రపతి ఆధ్వర్యంలో రాజ్యాంగ ప్రవేశిక సామూహిక పఠనాన్ని చేపట్టారు.

తెలుగు, మలయాళం, మరాఠీ, నేపాలీ, పంజాబీ, బోడో, కశ్మీరీ, ఒడియా, అస్సామీ భాషల్లోకి అనువదించిన రాజ్యాంగ ప్రతులను విడుదల చేశారు. ఈసందర్భంగా రాష్ట్రపతి మాట్లాడారు.“ఈ చరిత్రాత్మక దినోత్సవం సందర్భంగా మీ అందరి మధ్య ఉండటం నాకు సంతోషంగా ఉంది. 1949, నవంబర్ 26న రాజ్యాంగసభ సెంట్రల్ హాలులో రాజ్యాంగ సభ సభ్యులు భారత రాజ్యాంగాన్ని రూపొందించే పనిని పూర్తి చేసి ఆమోదించుకున్నారు. -మిగతా 2లో

# విద్యార్థులు రాజకీయాల్లోకి వచ్చి సమాజంలో మార్పు తీసుకురావాలి

నేను స్టాన్ ఫోర్డ్ ప్రవేశపరీక్ష సందర్భంగా రాసిన వ్యాసంలో ప్రజాసేవ, పాజిటివ్ లీడర్ షిప్ తో సమాజంలో మార్పు వస్తుందని రాశాను. మీరు భవిష్యత్తులో ఏ వృత్తిలోకి వెళ్లినా నైతికతను వీడొద్దు. రాజకీయాల్లో పాజిటివ్ లీడర్ షిప్ తేవడానికి కృషిచేయండి. ప్రపంచంలో ఏ దేశంలోకి వెళ్లినా భారతదేశం, ఆంధ్రప్రదేశ్ కు గర్వకారణంగా నిలబడాలని మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు.

**లివింగ్ క్లాస్ రూమ్ ఆఫ్ డెమొక్రసీ**

రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో 7 లక్షల మందితో పోటీపడి మీరంతా ఇక్కడకు రావడం చాలా ఆనందంగా ఉంది. మనసులో ఒకటి సాధించాలి అనుకున్నపుడు దాని వెనుక ఎంతో కష్టం ఉంటుంది. ఈ కార్యక్రమాన్ని అసెంబ్లీ ప్రాంగణంలో పెట్టాలని పోరాడాను. ఈ రోజు మనం చూసింది లివింగ్ క్లాస్ రూమ్ ఆఫ్ డెమోక్రసీ. శాసనసభ కార్యకలాపాలన్నీ మీరు ఈరోజు చూశారు. అనేక ప్రశ్నలు, బిల్లులు తెచ్చారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమం చేయాలన్నది మన ప్రభుత్వ లక్ష్యం. రైతుల సమస్యలు, పిల్లలు సెల్ ఫోన్ ఎడిక్షన్, యాంటీ డ్రగ్స్ క్యాంపెయిన్ పై నమూనా అసెంబ్లీలో మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు క్రమశిక్షణ, హుందాతనం ముఖ్యం. శాసనసభలో చాలా ఎమోషన్స్ ఉంటాయి. వాటిని అదుపు చేసుకున్నపుడే ప్రజాస్వామ్య భాగస్వామ్యం ఏర్పడుతుంది.

**ప్రజాస్వామ్యంలో ప్రతిస్వరం ముఖ్యమే**

1949లో భారతదేశ రాజ్యాంగాన్ని అమలు చేయడం జరిగింది. ఎంతోమంది పెద్దల కృషితో, చర్చల ద్వారా ఏర్పాటుచేసుకున్నాం. కేవలం మన ప్రాథమిక హక్కుల గురించి కాదు, బాధ్యతల గురించి కూడా తెలుసుకోవాలి. విలువలు, సమష్టి బాధ్యత గురించి ఆలోచించాలి. ప్రజాస్వామ్యంలో ప్రతివ్యక్తి స్వరం చాలా ముఖ్యం. ఇది మనమంతా గుర్తుపెట్టుకోవాలి. నమూనా అసెంబ్లీలో మీ వాయిస్ విన్నాం. మంత్రులంతా చూశారు. శాసనసభ చైతన్యవంతంగా నడవాలని అనుకున్నాం. హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తించి ముందుకెళ్లాలి. ఏడాది క్రితం ఇదే కాంపౌండ్ లో సీఎం చంద్రబాబు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సమావేశం ఏర్పాటు చేశారు. పిల్లల కోసం బాలల భారత రాజ్యాంగాన్ని తెస్తాం, యావత్ దేశ పిల్లలకు అందించే బాధ్యత తీసుకుంటానని మాట ఇచ్చాను. మీ అందరి సమక్షంలో ఆ పుస్తకాన్ని ఈరోజు ముఖ్యమంత్రి గారిచే ఆవిష్కరించాం. దీనిని పిల్లలకు అర్థమయ్యే రీతిలో రూపొందించాం.

**పుస్తకంలో స్ఫూర్తిప్రదాతల గాథలు**

రాజ్యాంగం భారతదేశానికి ఆత్మ లాంటిది. గాంధీజీ, నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, మౌలానా అజాద్ వంటి వారి స్ఫూర్తిప్రదాతల గాథలతో రూపొందించాం. మంగళగిరికి చెందిన కనకపుట్లమ్మను నిన్న ఇంటికి పిలిపించి మాట్లాడాను. వారి కుటుంబం నేపథ్యం నాకు స్ఫూర్తినిచ్చింది. ఆమె తండ్రి పోలియోతో బాధపడుతుంటే... తల్లితో కలిసి కూరగాయల వ్యాపారం చూసుకొని, పొద్దున స్కూలుకెళ్లి చదువుకొని క్లాస్ టాపర్ గా మనముంద నిలుచింది. మీ అందరి సక్సెస్ లో తల్లిదండ్రుల కృషి చాలా ఉంది. ఇటీవల చాగంటి కోటేశ్వరరావు గారితో నైతిక విలువలపై సమావేశం ఏర్పాటుచేశాం. ఆయన ఒక మంచి మాట చెప్పారు. మనం తీసుకోబోయే నిర్ణయం ఒక్కసారి ఆలోచించి, తల్లికి చెప్పలేని నిర్ణయం తీసుకోకూడదు అని అన్నారు.

**దేశభవిష్యత్ మీ చేతుల్లోనే..!**

మీరంతా భవిష్యత్తులో ప్రయోజకులుగా మారతారు. భవిష్యత్తు మీ చేతిలో ఉంది. నరేంద్ర మోదీజీ వికసిత్ భారత్ 2047 లక్ష్యానికి అనుగుణంగా భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తయారుచేయాలి. ఇది కేవలం అధికారులు, ప్రజాప్రతినిధులతో సాధ్యం కాదు, మీరంతా ఈ యజ్ఞంలో భాగస్వాములు కావాలి. ఈ లక్ష్యసాధనలో నైతిక విలువలు కూడా చాలా అవసరం. అందుకే ముఖ్యమంత్రి.. చాగంటికి కేబినెట్ ర్యాంకు ఇచ్చి సలహాదారులుగా నియమించారు. ఆయన ప్రభుత్వ వాహనం, ఇతర సౌకర్యాలు కూడా తీసుకోవడం లేదు. సొంత ఖర్చుతో నా బాధ్యత నిర్వహిస్తానని చెప్పారు. మీరంతా రాబోయే తరం ప్రతినిధులు. మీ కోసం మేం అహర్నిశలు కష్టపడుతున్నాం. ప్రజాప్రభుత్వం వచ్చాక 9,600 పాఠశాలల్లో వన్ క్లాస్ వన్ టీచర్ విధానాన్ని తెచ్చాం. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహిస్తున్నాం. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అనుసంధానం కావాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వంగా చేయాల్సిన బాధ్యత మేం చేస్తాం. సమాజాన్ని ముందుకు నడపడంలో తల్లిదండ్రుల బాధ్యత ఉంది. నేను ఇక్కడ ఉన్నానంటే నా తల్లి భువనేశ్వరి కారణం. చిన్నతప్పు చేసినా నన్ను మా తల్లి మందలిస్తుంది.

**మహిళలను గౌరవిస్తేనే అభివృద్ధి**

తెలుగువాడుక భాషలో మహిళలను కించపర్చే పదాలకు వాటికి అడ్డుకట్ట వేయాలి. గాజులు తొడుక్కున్నావా? చీర కట్టుకున్నావా? అమ్మాయిలా ఏడవొద్దు.. వంటి పదాలకు ఫుల్ స్టాప్ పెట్టాలి. ఇంట్లో అలాంటివి వాడవద్దని నా మాటగా చెప్పండి. వికసిత్ భారత్ సాధించాలంటే సమాజంలో స్త్రీ, పురుషులు సమానమని నిరూపించాలి. మగవాళ్లతో

మొదటిపేజీ తరువాయి

సమానంగా ఆడవారిని గౌరవించినపుడే ఆ దేశం అభివృద్ధి చెందుతుంది. మహిళలను గౌరవించడం మనమంతా బాధ్యతగా తీసుకోవాలి. ఈనాటి కార్యక్రమాన్ని 45 వేల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు లైవ్ లో చూస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు పోటీపడి రాలేకపోయిన వారికి ప్రభుత్వం మెరుగైన అవకాశాలు కల్పిస్తుంది. విద్యార్థులు స్పష్టతతో భయం లేకుండా మాట్లాడాలి. చర్చ వాస్తవాల ఆధారంగా ఉండాలి. ఎదుటివారి అభిప్రాయం నచ్చకపోతే కించపర్చకుండా విభేదించాలి" అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## నోటి దూల మళ్లీ మొదలైంది.. సజ్జల జైలుకు వెళ్లడం ఖాయం: బుద్దా వెంకన్న

ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఎన్నో విచారణలు చేసినా చంద్రబాబుపై ఎలాంటి తప్పులు నిరూపించలేకపోయారని బుద్దా వెంకన్న గుర్తుచేశారు. జగన్ అన్యాయంగా కేసులు పెడితే ప్రజలే చంద్రబాబుకు అండగా నిలిచారన్నారు. అందుకే ఎన్నికల్లో 151 సీట్ల నుంచి వైసీపీని 11 స్థానాలకు పరిమితం చేసి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని విమర్శించారు. రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్న సజ్జల, గత ఐదేళ్లలో గంజాయి సాగు చేయించి కోట్లు దండుకున్నారని ఆరోపించారు."వైసీపీ నాశనానికి సజ్జల మూల కారణమని మీ పార్టీ నేతలే చెబుతున్నారు. మద్యం ద్వారా పేదల ప్రాణాలు తీసి కోట్లు దోచుకున్నారు కాబట్టే కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. త్వరలోనే నీ పాత్ర బయటకొస్తుంది, నువ్వు జైలుకు వెళ్లడం ఖాయం" అని బుద్దా వెంకన్న హెచ్చరించారు. వల్లభనేని వంశీ, జోగి రమేశ్‌ల వెనుక సూత్రధారి సజ్జలనే అని... సజ్జల తప్పకుండా జైలుకు వెళతారని జోస్యం చెప్పారు. మీ గురించి విజయసాయిరెడ్డి మొత్తం చెప్పేశారని అన్నారు.

"ర్యాలీలకు, విదేశీ పర్యటనలకు వెళ్లే జగన్‌కు కోర్టుకు వెళ్లాలంటే అనారోగ్యం గుర్తుకొస్తుంది. చంద్రబాబును అన్యాయంగా టచ్ చేస్తేనే మీ పార్టీ అడ్రస్ గల్లంతైంది. మళ్లీ టచ్ చేసే దమ్ము, ధైర్యం మీకెక్కడివి? మీడియా ఉందని ఇష్టమొచ్చినట్లు మా ప్రభుత్వంపై విమర్శలు చేస్తే సహించేది లేదు" అని బుద్దా వెంకన్న స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

## జగన్ మీడియాపై కేసు నమోదు

స్వాధీనం చేసుకున్నట్లు నిరాధారమైన వార్తలు ప్రసారం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కథనాల్లో పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌పై కూడా హేయమైన, కల్పిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తనను, ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌ను ప్రజల దృష్టిలో చులకన చేసేందుకే ఉద్దేశపూర్వకంగా ఈ ప్రచారం చేశారని చెన్నయ్య ఆరోపించారు. టీవీలో వచ్చిన కథనాలను కొందరు సోషల్ మీడియాలో వైరల్ చేశారని కూడా ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఫిర్యాదు ఆధారంగా జగన్ మీడియా ప్రతినిధులు తలారి సురేంద్రనాథ్, వై. అశోక్‌వర్ధన్‌తో పాటు యాజమాన్యం మరియు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ వీరానాయక్ వివరించారు.

## శంకరగుప్తం డ్రెయిన్‌పై పవన్ దృష్టి.. అధికారులకు సున్నిత హెచ్చరిక

సంక్రాంతి పండుగ తర్వాత కోనసీమ వ్యాప్తంగా ఉన్న డ్రెయిన్ల సమస్యపై పూర్తిస్థాయి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. "గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తున్నాం. అబద్ధపు మాటలు చెబితే యువత నమ్మరు" అని ఆయన వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంగా శంకరగుప్తం డ్రెయిన్ సమస్యపై అధికారుల తీరును పవన్ కల్యాణ్ సున్నితంగా తప్పుబట్టారు. డ్రెయిన్ ఆక్రమణలపై అధికారులు ఎందుకు దృష్టి పెట్టలేదని ప్రశ్నించారు. గతంలో ఇరిగేషన్ నిపుణుడు రోశయ్య కమిటీ ఇచ్చిన నివేదికను ఎందుకు పక్కన పెట్టారని నిలదీశారు. రైతుల సమస్యలపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు.

## అలా ఉంటే కొన్ని పనులు జరగవు కాంగ్రెస్ నేతలకు థరూర్ కౌంటర్..

రాజకీయాలు కాదన్నారు. దుబాయ్‌లో జరిగిన ఒక మీడియా కార్యక్రమంలో థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రజలు సిద్ధాంతాల పైన మాత్రమే ఆసక్తి చూపిస్తారు. కానీ మీరు ఆవిధంగా ఉండడం వల్ల చాలా పనులు చేయలేరు. ఎవరో ఎన్నికల్లో గెలిచి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు. మీరు మీ రాష్ట్రంలో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు. కానీ మీరు కేంద్రానికి సహకరించకపోతే ఏదైనా పనిని ఎలా చేయగలరు. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని మోదీ చెప్పిన అంశాలను ప్రస్తావించాను కానీ.. ఆయనను ప్రశంసించలేదు. అయినప్పటికీ నా వ్యాఖ్యలపై విమర్శలు చేస్తున్నారు. ప్రస్తుతం మన దేశంలో ఇలాంటి వాతావరణమే ఉంది" అని థరూర్ అన్నారు.

ఇటీవల ఓ ప్రైవేటు కార్యక్రమంలో ప్రధాని మోదీ చేసిన ప్రసంగానికి కితాబిస్తూ థరూర్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అభివృద్ధి కోసం భారత్ ఎంత తపనపడాలో, బ్రిటిషు కాలం నాటి మనస్తత్వాన్ని ఎలా వీడాలో ప్రధాని మోదీ తన ప్రసంగంలో తెలిపారని థరూర్ పేర్కొన్నారు. ఎప్పుడూ ఎలక్షన్ మోడ్‌లో ఉంటానని తనను అందరూ ఆరోపిస్తుంటారని మోదీ చెప్పారని.. కానీ ప్రజల సమస్యల విషయంలో ఆయన ఎప్పుడూ ఎమోషనల్ మోడ్‌లో ఉంటారని రాసుకొచ్చారు. ఈ పోస్టుపై కాంగ్రెస్ నేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ తీవ్రంగా స్పందించారు. భాజపా సిద్ధాంతాలు నచ్చితే ఇంకా కాంగ్రెస్‌లోనే ఎందుకు కొనసాగుతున్నారని థరూర్‌ను ప్రశ్నించారు. కాంగ్రెస్ కంటే భాజపా వ్యూహాలు బాగున్నాయని భావిస్తే అందుకు తగిన ఆధారాలతో వివరణ ఇవ్వాలని థరూర్‌కు సూచించారు.

## గ్రామ సచివాలయ వ్యవస్థ నిర్మాణంపై అధ్యయనం

ఆయన మంత్రుల బృందంతో కలిసి సచివాలయ సిబ్బందికి పదోన్నతుల కల్పన, వారిని ఇతర శాఖలతో అనుసంధానించడానికి ఉన్న అవకాశాలపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో చర్చించారు. మంత్రులు డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, అనిత, సత్యప్రసాద్, అచ్చెన్నాయుడు, నారాయణ, రవికుమార్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు. సచివాలయ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించినప్పటికీ ఆ వ్యవస్థ నిర్మాణం దెబ్బతినకూడదనే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని పవన్‌కల్యాణ్ సూచించారు. పదోన్నతుల ప్రక్రియను వేగవంతం చేసేందుకు అవసరమైతే ప్రతినెలా సమావేశమై లోటుపాట్లపై చర్చిద్దామన్నారు.

## సంవిధాన్ సదన్‌లో రాజ్యాంగ దినోత్సవం

ముసాయిదా కమిటీ ఛైర్మన్ బీఆర్ అంబేడ్కర్ మన రాజ్యాంగ వాస్తుశిల్పుల్లో ముఖ్యులు. ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేయడం ద్వారా మన సోదరీమణుల సాధికారతకు పార్లమెంట్ చర్యలు తీసుకుంది. జీఎస్టీ ద్వారా ఆర్థిక సమైక్యతను ప్రోత్సహించారు. ఆర్టికల్ 370తో రాజకీయ సమైక్యతకు ఉన్న ఆటంకం తొలగిపోయింది" అని స్వాతంత్ర్యం అనంతరం ప్రభుత్వాలు తీసుకున్న చర్యల గురించి ప్రస్తావించారు. కాగా.. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వశాఖలు, విభాగాలు, వాటి అనుబంధ కార్యాలయాలు, రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాయి.

ఈ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. రాజ్యాంగం అంటే ఒక పుస్తకం కాదని దేశ ప్రజలకు లభించిన వాగ్దానమని పేర్కొన్నారు. దీనిద్వారా ప్రాంతం, మతం, కులం, సంపదతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరికీ న్యాయం, సమానత్వం, గౌరవం లభిస్తుందని, అది పేదలు, అణగారిన వర్గాల రక్షణ కవచం అని రాసుకొచ్చారు.

## నేను, సోనియా, రాహుల్ కలిసి ఆ సమస్యను పరిష్కరిస్తాం: మల్లికార్జున ఖర్గే

త్వరలోనే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. "నేను, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కలిసి దీనికి ఒక ముగింపు పలుకుతాం" అని ఆయన మీడియాకు తెలిపారు. 2023 ఎన్నికల తర్వాత సీఎం పదవిని చెరో 2.5 ఏళ్లు పంచుకోవాలనే ఒప్పందం జరిగిందనే ప్రచారం నేపథ్యంలో ఈ సంక్షోభం ముదిరింది. ఆ గడువు సమీపించడంతో డీకే శివకుమార్ వర్గానికి చెందిన కొందరు ఎమ్మెల్యేలు ఢిల్లీకి చేరుకుని అధిష్ఠానంపై ఒత్తిడి పెంచారు. వారిలో ఒకరైన ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ... 200 శాతం డీకే శివకుమార్ త్వరలో సీఎం అవుతారు అని ధీమా వ్యక్తం చేశారు.

ఈ పరిణామాలపై డీకే శివకుమార్ ఆచితూచి స్పందించారు. పార్టీకి ఇబ్బంది కలిగించేలా తాను బహిరంగంగా మాట్లాడనని, అయితే ఆశలు కలిగి ఉండటంలో తప్పులేదని వ్యాఖ్యానించారు. మరోవైపు, సీఎం సిద్ధరామయ్య కూడా అధిష్ఠానం నిర్ణయమే అంతిమమని, ఈ గందరగోళానికి తెరదించాల్సిన బాధ్యత హైకమాండ్‌దేనని పేర్కొన్నారు.

గత వారం వరకు పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని, అంతా బీజేపీ సృష్టిస్తున్న ప్రచారమని కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణ్‌దీప్ సుర్జేవాలా చెప్పడం గమనార్హం. డిసెంబర్ 1న పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యేలోపు ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. రానున్న 48 గంటల్లో రాహుల్ గాంధీతో ఖర్గే భేటీ అయి, ఆ తర్వాత ఇరువురు నేతలను ఢిల్లీకి పిలిపించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# రాజ్యాంగం యొక్క ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 26)**

రాజ్యాంగం యొక్క ఫలాలు ఆర్థిక అసమానతలు లేకుండా సామాజిక వ్యత్యాసం లేకుండా ప్రతి ఒక్కరికి అందాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. బుధవారం జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఒంగోలు పట్టణంలో గల ఇందిరా ప్రియదర్శిని లా కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజంలో ప్రతి ఒక్కరూ రాజ్యాంగం పట్ల కనీస అవగాహన కలిగి ఉండటం ద్వారా తమ హక్కులను పరిరక్షించుకోవచ్చన్నారు. అదే విధంగా బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో విమెన్ యాక్టివిస్ట్ యామిని శర్మ, కళాశాల అధ్యక్షులు కొమ్మి నరసింహారావు, కరస్పాండెంట్ సివి రామకృష్ణారావు, ప్రిన్సిపల్ కె నటరాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




# పోరుమామిళ్ల సిఐ హేమ సుందర్‌రావును మర్యాదపూర్వకంగా కలిసిన ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న, సెక్రెటరీ పణీరావు

**(షణ్ముఖ వెలుగు, పోరుమామిళ్ల, నవంబర్ 26)**

పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ సుందర్‌రావుని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న, సెక్రెటరీ ఫణిరావు, ఆర్గనైజర్ సెక్రెటరీ రాజు, ఆఫీస్ సెక్రటరీ జి శ్రీనివాసులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పోరుమామిళ్లలో ట్రాఫిక్ సమస్యలు అసాంఘిక కార్యక్రమాలు సీఐతో చర్చించారు. రోడ్డు ఇన్ కంప్లీట్ వల్ల ట్రాఫిక్ సమస్య పోరుమామిళ్లలో చాలా ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. సిఐ మాట్లాడుతూ సాధ్యమైనంతవరకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా షాప్ యజమానులతో, తోపుడుబండ్ల వాళ్లతో, స్కూల్ బస్సు యజమానులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అందరూ సహకరిస్తే ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేస్తానని ఆయన తెలిపారు. కాంట్రాక్ట్ వాళ్లను కూడా పిలిచి త్వరగా రోడ్డును పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని వారికి సూచిస్తానని తెలిపారు.



షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# నూతన మార్కాపురం జిల్లాను చంద్రన్న మార్కాపురం జిల్లాగా చేసుకుంటాం

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి








(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 26)

నిన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కాపురం జిల్లా ప్రకటించడంతో నూతన మార్కాపురం జిల్లా వ్యాప్తంగా సంబరాలు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా మార్కాపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, జనసేన నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, నియోజవర్గ బిజెపి ఇన్‌ఛార్జి పీ వీ కృష్ణారావు, జనసేన పార్టీ నాయకులు సయ్యద్ సాదిక్, ఇతర పార్టీల నాయకులు, మేధావులు ప్రెస్ మీట్ నిర్వహించి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుగా ప్రెస్ క్లబ్ వారు మార్కాపురం జిల్లా ప్రకటించినందుకు స్థానిక ఎమ్మెల్యే వారికి, ఇతర నాయకులకు సన్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ అప్పట్లో వైసిపి ప్రభుత్వ హయాంలో జిల్లాల పునర్విభజన జరిగినప్పుడు అత్యంత వెనుకబడిన అన్ని రంగాల్లో విద్య ఉపాధి వైద్యం తదితర అన్ని రంగాల్లో వెనుకబడిన ఈ ప్రాంతాన్ని మార్కాపురం ప్రత్యేక జిల్లా చేయాలని 63 రోజుల పాటు ఇక్కడ ఉన్న అన్ని పార్టీలు, మేధావులు, వాణిజ్య వర్గాలు, రైతులు అన్ని వర్గాలతో కలిసి ప్రజా ఉద్యమం నిర్మించామని, కానీ అప్పటి వైసిపి పాలకులు దాన్ని విస్మరించి అడుగుడున ఉద్యమానికి అడ్డుపడ్డారని చివరకు సైకిల్ యాత్ర తలపెట్టినా, అది కూడా విఫలం చేసి ఈ ప్రాంత ప్రజల మనోభావాలు దెబ్బతీశారన్నారు. కానీ అదృష్టం కొద్దీ అప్పటి ప్రతిపక్ష (తరువాయి 4లో...)

# నేటి నుంచి నీటి రవాణా

## వెలుగు కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు



షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సెలవు పై కనిగిరి కమిషనర్
తాత్కాలికమా లేక లాంగ్ లీవా?
నీటి రవాణా లో నిర్లక్ష్యమే కారణమా
గత కమిషనర్ రంగారావు బాటలో కృష్ణమోహన్‌రెడ్డి?

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, నవంబర్ 25)

www.shanmukhavelugu.com
26 Nov 2025 - Page 3

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, నవంబర్ 26)

నీటి రవాణా ఆగిపోవడంతో కనిగిరి ప్రజల నీటి కష్టాల పై షణ్ముఖ వెలుగులో " సెలవు పై కనిగిరి కమిషనర్ " కథనం ప్రచురితమైంది. సెలవు పై వెళ్ళిన మున్సిపల్ కమిషనర్ కూడా నీటి రవాణా పై ఇన్‌ఛార్జి కమిషనర్, ఏఈ, జెఈలతో మాట్లాడినట్లు తెలిసింది. నీటి రవాణాకు సంబంధించి మున్సిపల్ పాలకవర్గం స్పందించలేదని మున్సిపల్ అధికారులు ప్రచారం చేస్తున్నారు. ఇన్‌ఛార్జి కమిషనర్ ప్రసాద్, ఏఈ మధులు బుధవారం మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్‌ను కలిసి నీటి రవాణా ఫైలు పై సంతకం చేయించినట్లు సమాచారం. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వలనే నీటి రవాణా ఆగిపోయిందని టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. వెలుగులో వచ్చిన కథనం పై మున్సిపల్ పాలకవర్గంతో పాటు టీడీపీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళడంతో నీటి రవాణా వెంటనే తిరిగి ప్రారంభించాలని ఎమ్మెల్యే ఉగ్ర ఆదేశించినట్లు తెలిసింది. దీంతో నీటి రవాణా టెండర్ ప్రక్రియలో చలనం వచ్చింది. గురువారం నుండి నీటి రవాణా జరగనుంది. ఈ విషయమై ఇన్‌ఛార్జి కమిషనర్ ప్రసాద్‌ను వెలుగు ప్రతినిధి సంప్రదించగా గురువారం నుంచి యథావిధిగా నీటి రవాణా జరుగుతుందన్నారు. కనిగిరి పట్టణంలో నీటి కష్టాలు ఎదుర్కొంటున్న ప్రజలు వెలుగు పత్రికకు అభినందనలు తెలిపారు. అయితే ఈ విషయం పై సదరు కాంట్రాక్టర్‌ను వెలుగు ప్రతినిధి సంప్రదించగా బిల్లుల చెల్లింపు జరగలేదని, బిల్లులు చెల్లిస్తే నీటి రవాణా (తరువాయి 4లో...)

# ప్రతి ఇంటికి ఒక పారిశ్రామిక వేత్తని తయారు చేయడమే లక్ష్యంగా పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ పి రాజబాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 26)



జిల్లాలో ప్రతి ఇంటికి ఒక పారిశ్రామిక వేత్తని తయారు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి రాజబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో జిల్లా స్థాయి ఇండస్ట్రీస్, ఎక్స్ పోర్ట్స్ ప్రమోషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు స్థాపించడానికి పెద్ద ఎత్తున ప్రోత్సహించా లని తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో పరిశ్రమల స్థాపన కోసం పారిశ్రామి పారిశ్రామికవేత్తల నుండి వచ్చిన దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలని ఆయన అన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపన కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అనుమతు లు మంజూరు చేయా లని ఆయన అన్నారు. జిల్లాలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం క్రింద 1489 మందిలబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించ డానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో పరిశ్రమలు స్థాపించ డానికి వైజాగ్ లోజరిగిన పారిశ్రామిక వేత్తలసదస్సులో 5 కంపెనీలు1200 కోట్ల (తరువాయి 4లో...)

# బతికున్న రైతును చంపిన అధికారులు

## అధికారుల తప్పిదంతో అన్నదాతకు అందని భరోసా



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 26)

ప్రభుత్వము అర్హులైన రైతులకు సంక్షేమ పథకాలు అమలు చేసి వారికి తోడ్పాటు అందించేందుకు కృషి చేస్తుంటే అధికారులు మాత్రం వారి తప్పిదాలతో రైతుల సంక్షేమ పథకాలు అందకుండా చేస్తున్నారు. అధికారుల తప్పిదానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల సర్వే నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ పథకాలకు అర్హత ఉన్నా కూడా వాళ్ళు చేసిన తప్పిదాలతో రైతు చనిపోయినట్లు

4

# ధాన్యం ను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 26)





రైతులు సాగు చేసిన ధాన్యం పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ భరోసా ఇచ్చారు. చుండూరు, వేమూరు, కొల్లూరు మండలాలలో బుధవారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ధాన్యం ఆరబెట్టిన కల్లాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. చుండూరు వలివేరు, వేమూరు జంపని, కొల్లూరు రైతు సేవ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా కేంద్రాలలో ధాన్యం సేకరణ ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. ఆన్ లైన్ లో రైతుల పేర్లతో నమోదైన స్లాట్ బుకింగ్ ప్రక్రియపై ఆరా తీశారు. నమోదులోనే సాంకేతిక సమస్యలు తలెత్తడంతో కలెక్టర్ అక్కడికక్కడే ఫోన్ చేసి సాంకేతిక నిపుణుల ద్వారా వాటిని పరిష్కరించారు. రైతులు ఆందోళన చెందరాదని, ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని కలెక్టర్ చెప్పారు. హమాలీలు, రవాణా ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. అనంతర మీడియాతోను ఆయన మాట్లాడారు. దళారీల మాటలు నమ్మి మోసపోవద్దని, మీరు కష్టపడి చమటోడ్చి పండించిన పంటను ఆర్.ఎస్.కె.లలో అమ్ముకోవాలని రైతులకు కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం ప్రారంభించిన ధాన్యం సేకరణ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. చుండూరు మండలం వలివేరు గ్రామంలోని రైతు సేవ కేంద్రంలో ఇద్దరు రైతులు ధాన్య అమ్మడానికి స్లాట్ ఇచ్చినప్పటికీ ఒక్క బస్తా కూడా కొనుగోలు చేయకపోవడం ఏమిటని సిబ్బందిని కలెక్టర్ నిలదీశారు. వ్యవసాయ శాఖ సహాయకులు, డీసీఎంఎస్ డేటా ఎంట్రీ ఆపరేటర్ నిర్లిప్తంగా వ్యవహరించడంపై చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ను ఆదేశించారు. 26వ తేదీన వెంకటేశ్వరరావు అనే రైతు పేరుతో 202 బస్తాలు, లక్ష్మి అనే రైతు పేరుతో 110 బస్తాలు అమ్ముకోవడానికి స్లాట్ వచ్చినప్పటికి పట్టించుకోకపోవడం ఏమిటని ఆరా తీశారు. ఒక వైపు భారీ వర్షాల (తరువాయి 4లో...)

## గ్రామంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 26)

ఉలవపాడు గ్రామంలో వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో 76వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉలవపాడు లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు నన్నం పోతురాజు, రాష్ట్ర వైఎస్ఆర్సిపి జాయింట్ సెక్రెటరీ వెలిచెర్ల ధనకోటి , వైస్ ఎంపీపీ సయ్యద్ ఫజల్, మండల కో అప్షన్ షేక్ ఖాదర్ బాషా, జిల్లా బీసీ సెల్ సెక్రెటరీ కోటు కోటయ్య, జిల్లా ప్రచార కమిటీ ఉపాధ్యక్షులు కట్టా శీనువాసులు, నియోజవర్గ యువజన విభాగం అధ్యక్షులు మద్దసాని నవీన్ కృష్ణ, మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ దస్తగిరి, మండల ఆర్టిఐ అధ్యక్షులు షేక్ అహ్మద్ భాష, మండల పార్టీ జనరల్ సెక్రెటరీ మానం సుబ్బారావు, పార్టీ నాయకులు సన్నె బోయిన సుధాకర్, దాసర రాము, హనుమంతరావు, రమేష్, భాష, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో శాస్త్రోక్తంగా శ్రవణా నక్షత్ర పూజలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 26)

శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. శ్రీగిరి దేవస్థానం అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. నాద నీరాజనం.. చతుర్వేద పారాయణ.. విష్ణు సహస్ర నామ పారాయణతో పాటు భారత భాగవత భగవద్గీత రామాయణ శ్లోకాలను గానం చేసారు. గాయని ఫణిదీప్తి అన్నమయ్య సంకీర్తనలను మృదు మధురంగా ఆలపించి భక్తులను అలరించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు పర్యవేక్షించారు. శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## వామ్మో పోలీసులు హడలెత్తిపోతున్న వాహనదారులు

### సరైన పత్రాలు లేని వాహనదారుల పై కేసులు నమోదు చేస్తున్న ఎస్ఐ వి వేమన



(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 26)

పొదిలి పట్టణంలోని మార్కాపురం అడ్డ రోడ్డు, విశ్వనాధపురం సెంటర్, పెద్ద బస్టాండ్, చిన్న బస్టాండ్ సెంటర్లు, దర్శి రోడ్లలో మైనర్ బాలురు పై ఎస్ఐ వి వేమన బుధవారం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసారు. పట్టణంలో నియమ నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా మైనర్ బాలురు ద్విచక్ర వాహనాల పై తిరుగుతున్న సందర్భంగా ప్రత్యేకంగా కేసులు నమోదు చేశారు. మైనర్ బాలురు పై ఈ చలానా విధించడమే కాకుండా రోడ్డు ప్రమాదాల పై మైనర్లకు అవగాహన కల్పించారు. మైనర్ బాలురు ద్విచక్ర వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మైనర్ బాలురకు ద్విచక్ర వాహనాలు ఇచ్చి బయటకు పంపవద్దని మైనర్ బాలుర కుటుంబ సభ్యులకు ఎస్ఐ తెలియజేశారు.

# నూతన మార్కాపురం జిల్లాను చంద్రన్న మార్కాపురం జిల్లాగా చేసుకుంటాం

నాయకులు నారా చంద్రబాబు నాయుడు తన పుట్టినరోజు వేడుకలు మార్కాపురం పట్టణంలో జరుపుకోవడం అప్పట్లో ఈ ప్రాంత ప్రజల కోసం రెండే హామీలు ఇచ్చారన్నారు. ఒకటి మార్కాపురం ప్రత్యేక జిల్లా, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి అని ప్రభుత్వం ఏర్పడిన ఒకటిన్నర సంవత్సరం కాలంలోనే దాన్ని అమలు చేయడం ఈ ప్రజా ప్రభుత్వనికే సాధ్యమని అన్నారు. ఇప్పుడు ప్రత్యేక జిల్లా ప్రకటించడంతో ఈ జిల్లాకు త్వరలోనే చంద్రన్న మార్కాపురం జిల్లాగా చేసుకుంటామని అన్నారు. ఈ జిల్లా సాధన వెనుక ఎంతోమంది త్యాగాలు ఉన్నాయని, వారిలో ప్రతి ఒక్కరికి ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారన్నారు. ఇప్పటికీ కొంత మంది దుష్టశక్తులు జిల్లాతో ఏం సాధిస్తారని అంటున్నారని, అది అడగాల్సింది ఇప్పుడు కాదని, అడిగే వారు తమ పిల్లలను అడగాలని అన్నారు. త్వరలోనే ఈ ప్రాంతాన్ని



హార్టికల్చర్ హబ్‌గా, పారిశ్రామిక కారిడార్‌గా, వైద్య రంగానికి హబ్‌గా తయారు చేసి చూపిస్తామని, ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరు దానికి సహకరించి చంద్రన్న మార్కాపురం జిల్లాను అన్ని రంగాల్లో




అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, రాష్ట్ర నాయకులు మస్తానయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యం ను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది




హెచ్చరికల నేపథ్యంలో రైతులు తక్కువ ధర కి దళారులకు అమ్ముకుంటుంటే రైతు సేవా కేంద్రంలో ఎందుకు సేకరించలేదని నిలదీశారు. 20 నుంచి ఇరువురి నుంచి సరైన సమాధానం రాకపోవడంతో చర్యలు తీసుకోవాలన్నారు. జంపని గ్రామాల్లో కళ్ళల్లో రైతులు ఆరబోసిన వరి ధాన్యాన్ని పరిశీలించారు. జంపని




ఆర్.ఎస్.కె.లలో రైతుల పేర్లను నమోదు చేయగా 119 బస్తాలు ధాన్యం సేకరణకు స్లాట్ వచ్చినప్పటికీ సేకరణలో సాంకేతిక సమస్యలు తలెత్తయని సిబ్బంది కలెక్టర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కలెక్టర్ అక్కడికక్కడే ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. గురువారం నుంచి ధాన్యం సేకరణ వేగంగా ప్రారంభించాలన్నారు. ధాన్యం సేకరణలో భాగంగా రైస్ మిల్లర్ల నుంచి బుధవారం సాయంత్రానికి రూ.26.70 కోట్లు పూచికత వచ్చిందని కలెక్టర్ చెప్పారు. 167 కొనుగోలు కేంద్రాలు జిల్లాలో ప్రారంభించామన్నారు. జిల్లాకు రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు ప్రభుత్వం అనుమతించిందన్నారు. మూడు లక్షల గోనె సంచులు గురువారానికి ఆర్ఎస్కేలకు చేరుతాయన్నారు. ఈనెల 29, 30 తేదీన వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు ఆందోళన చెందవద్దన్నారు. ఆర్ఎస్కేలలో అమ్ముకోవాలని సూచించారు.

క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని, పరిష్కరించడానికే కేంద్రాలను పరిశీలిస్తున్నానన్నారు. రైస్ మిల్లులను రైతు సేవా కేంద్రాలకు అనుసంధానించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లులకు కస్టర్డను నియమించామని వారంతా అందుబాటులో ఉండాలన్నారు. రైతులకు ఏ సమస్యలు వచ్చిన తక్షణమే కంట్రోల్ రూమ్ కి సమాచారం ఇవ్వవచ్చున్నారు. రైతులు సహకరించాలని ఆయన సూచించారు. ఆయన వెంట వ్యవసాయ శాఖ అధికారులు, తహసిల్దార్లు, తదితరులు ఉన్నారు.

# బతికున్న రైతును చంపిన అధికారులు



Know Your Status

Aadhaar Number ........ Enter CAPTCHA CAPTCHA Captcha Search

| Aadhaar No | Name | District | Mandal | Village | Status | Remarks | Payment Status | Bank Details |
| --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- |
| XXXXXXXX5833 | షేక్ హమీద్ | ప్రకాశం | మార్కాపురం | ఇడుపూరు | Eligible | eKYC Completed | Instalment -1: Payment Successful | ICICI BANK LTD XXXXXXXXXX7054 |
| XXXXXXXX5833 | షేక్ హమీద్ | ప్రకాశం | మార్కాపురం | ఇడుపూరు | Ineligible | Person Died | - | - |

ఆన్లైన్లో నమోదు చేయటంతో కుటుంబ సభ్యులకు షాక్ కు గురిచేసింది. ఈ తప్పిదాన్ని గుర్తించిన రైతులు కుటుంబ సభ్యులు సమీపంలో ఉన్న రైతు భరోసా కేంద్రానికి వెళ్లి అడగ్గా నిర్లక్ష్యపు సమాధానం చెప్పడంతో ఎంతో ఆందోళనకు గురైనారు. ఈ ఘటన మార్కాపురం మండలంలోని ఇడుపూరు గ్రామంలో చోటుచేసుకుంది. మార్కాపురం మండలంలోని ఇడుపూరు గ్రామానికి చెందిన షేక్ అమిద్ అనే రైతు తన భూమిని వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వము అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకానికి రైతు దరఖాస్తు చేసుకోగా రైతు ఆన్లైన్లో స్టేటస్ చూసుకోగా రైతు భరోసా అధికారులు చనిపోయినట్లు అధికారులు తెలియపరిచారు. దీనితో రైతు అయోమమయ స్థితిలో పడిపోయారు. దీనికి కారణమైన అధికారులను వెంటనే చట్టపరమైన చర్య చర్యలు తీసుకొవాలని రైతన్న కోరుతున్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని రైతు కోల్పోయాడు. ఈ సమస్యను పరిష్కరించాలంటూ రైతు భరోసా కేంద్రానికి వెళ్లగా అక్కడ అధికారులు ఎవరూ లేరన్నారు. కానీ అధికారులు పట్టి పట్టినట్లు వ్యవహరిస్తున్నారని రైతు ఆందోళన చెందారు. గత రెండు మూడుసార్లు అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ డబ్బులు జమైనట్లు తెలిపారు. కానీ అధికారుల నిర్లక్ష్యం వల్ల అన్నదాత సుఖీభవ పడలేదని ఆన్లైన్లో వెరిఫికేషన్ చేసుకోగా చనిపోయినట్లు చూపించింది. ఇలా చేస్తున్న నిర్లక్ష్యపు అధికారులను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతు కోరుతున్నారు.

# నేటి నుంచి నీటి రవాణా



చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. గురువారం ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రను కలిసి చర్చించిన అనంతరం నీటి రవాణా విషయంలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. మరి ప్రజల నీటి కష్టాలు నేటితోనైనా తీరేనేమో వేచి చూడాలి మరి...!

# ప్రతి ఇంటికి ఒక పారిశ్రామిక వేత్తని తయారు చేయడమే లక్ష్యంగా పనిచేయాలి

రూపాయలు పెట్టు బడులు పెట్టడానికి ఒప్పందాలు చేసు కున్నాయని వాటిని స్థాపించడానికి అవస రమైన చర్యలు తీసు కోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాల మహిళలచేస్తున్న వ్యాపారాలు మరింత అభివృద్ధి చేసే విధంగా వారికి అవసరమైన ఆర్థిక సహాయం అందించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో వ్యవసాయ ఉద్యానవన, మత్స్య శాఖలకు సంబంధించి యువతకు శిక్షణఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన చెప్పారు. జిల్లాలో డిగ్రీ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ చదువు కున్న విద్యార్థులకు పరిశ్రమలు స్థాపించ దానికి వారికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ బి శ్రీనివాసరావు, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీహరి, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నారాయణ, ట్రాన్స్ కో ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, జిల్లా రవాణాశాఖ అధికారి సుశీల, లీడ్ బ్యాంకు మేనేజర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్‌లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ ప్రమాణ స్వీకారం

## విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 26)

మార్కాపురంలోని కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కాలేజీలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. డిజిటల్ ఇంటరాక్టివ్ సెమినార్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి రాజ్యాంగ ప్రమాణ స్వీకారం నిర్వహించి, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలనే ప్రతిజ్ఞ చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలో అత్యంత సమగ్రంగా రూపుదిద్దుకున్న పత్రం. ఇది ప్రతి పౌరునికి హక్కులు మాత్రమే కాదు, బాధ్యతలను కూడా స్పష్టంగా తెలిపింది. నేటి విద్యార్థులే రేపటి దేశ నిర్మాతలుబీ అందువల్ల రాజ్యాంగంలోని విలువలను అర్థం చేసుకొని సమాజ నిర్మాణంలో నిబద్ధతతో వ్యవహరించడం అవసరం అని అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి.వి.అనిల్ కుమార్ మాట్లాడుతూ "సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ మూలాధారాలను ఆచరణలో పెంపొందించుకోవాలి. విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా పౌరసమాజ బాధ్యతల్లో కూడా ముందుండాలి. ప్రజాస్వామ్యం బలపడేది రాజ్యాంగం పట్ల గౌరవం, నిబద్ధత, అవగాహన ఉన్నప్పుడు మాత్రమే అని సూచించారు. బిటెక్ విద్యార్థులు అను శ్రావంతి, గౌతమి రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యతపై అర్థవంతమైన ప్రసంగాలు ఇచ్చి అందరి ప్రశంసలు పొందారు. రాజ్యాంగం యువతలో ప్రజాస్వామ్య స్ఫూర్తిని బలపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.

# కార్మికుల కొత్త చట్టాలను రద్దు చేయాలి







**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 26)**

కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి వ్యతిరేకంగా అమలుకు పూనుకున్న నాలుగు లేబర్ కోర్డులను రద్దు చేయాలని రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భవననిర్మాణ కార్మికసంఘం కంభం మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజావలి, ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అన్వర్ బాషా కంభం పట్టణంలో పనిచేస్తున్న కార్మికుల అడ్డాల దగ్గర, ఆటో

## రద్దు చేసిన చట్టాలను అమలు చేయాలని నిరసన

## పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేయడం దుర్మార్గం

### కార్మికుల సంఘాల నాయకులు

కార్మికుల దగ్గర కార్మికులతో కలిసి భవననిర్మాణ కార్మికుల, సీఐటీయూ బ్యానర్లు పెట్టి నినాదాలు చేశారు. ఎంతో మంది పోరాడి సంపాదించుకున్న కార్మికుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు ఉపయోగమైన చట్టాలు తొలగించి కొత్త చట్టాలు తెచ్చి కార్మికులకు ఎన్నోరకాలుగా ఇబ్బందులకు గురిచేస్తుందని కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను తొలగించడం దారుణమని కార్మికుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు గెలిచిన తరువాత కార్మికుల కడుపులు కొడుతుందని ఇప్పటికైనా మీ వైఖరి మార్చుకోకపోతే రాబోయే రోజులలో కార్మికులు అందరూ కలిసి మీకు తగిన బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భవననిర్మాణ కార్మికులతో పాటు మేము సైతం అంటూ కంభం టు రైల్వే స్టేషన్ ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కంభం బస్టాండ్‌లోని ఆటో స్టాండ్ లో ధర్నాలో ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి, కార్యదర్శి కుద్దోస్, ఉపాధ్యక్షులు రఫీ మొగల్ షబ్బీర్, కోశాధికారి ఖాదర్ వలీ, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.




# ఏపీఐఐసీ డైరెక్టర్‌గా ప్రసాద్‌రెడ్డి ప్రమాణస్వీకారం






**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, నవంబర్ 26)**

ఏపిఐఐసి డైరెక్టర్‌గా మంగళగిరిలో ప్రమాణ స్వీకారం చేసిన వర్దిరెడ్డి ప్రసాద్‌రెడ్డిని ఏపిఐఐసి చైర్మన్ మంతెన రామరాజు అభినందించారు. అనంతరం మంగళగిరిలో ఏర్పాటు చేసిన అభినంద సభలో పాల్గొన్న బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జి రితీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రసాద్‌రెడ్డి తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా ఈ డైరెక్టర్ పదవి వరించిందని తెలిపారు. ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి మాట్లాడుతూ ప్రసాద్‌రెడ్డి సౌమ్యుడు. నియోజకవర్గంలో అందరికీ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి సరైన ప్రాతినిధ్యం ఉంటుందని తెలిపారు. అనంతరం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలో బద్వేల్ పట్టణం సమీపంలో ఏపీఐఐసీ ఆధ్వర్యంలో సుమారు ఆరు వందల ఎకరాలు భూమి ఉందని తెలిపారు. ఆ భూమిలో బద్వేల్ ప్రజలకు ఉపయోగపడే పరిశ్రమలు తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వెంగల్‌రెడ్డి, రహదారులు భవనాల శాఖ డైరెక్టర్ సాధన, బిజెపి నాయకులు బొజ్జా రోసన్న, బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్, జనసేన నాయకులు పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి బద్వేల్ పట్టణ ఆర్యవైశ్యులు, రూప్రాంపేట శివాలయం ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, వర్దిరెడ్డి కుటుంబ సభ్యులు, అనుచరులు పాల్గొన్నారు. ఈ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాలన్నింటిని సూపర్ క్లాస్ కాంట్రాక్టర్ వద్దిబోయిన సాయి కిరణ్‌రెడ్డి దగ్గరుండి చూసుకున్నారు.




# ఆర్ఎస్ఎస్ రాజ్యాంగ వ్యతిరేకి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం దళిత బహుజనుల బాధ్యత




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 26)**

### దళిత హక్కులనేత నీలం ననాగేంద్రరావు

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రసాదించిన భారత రాజ్యాంగాన్ని దళిత బహుజనులు పరిరక్షించుకోవాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు పిలుపునిచ్చారు. బుధవారం ఒంగోలులోని తన కార్యాలయంలో అంబేద్కర్ రాజ్యాంగ 76 వ ఆమోద దినోత్సవ సందర్భంగా జరిగిన సమావేశంలో నాగేంద్ర మాట్లాడారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగమని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మనువాద ఆర్ఎస్ఎస్ మొదటి నుంచి వ్యతిరేకిస్తూ వస్తుందన్నారు. రాజ్యాంగాన్ని వ్యతిరేకించడం ఆర్ఎస్ఎస్ రహస్య అజెండా ఏమీ కాదని, ఇంటర్నెట్ లోకి వెళ్ళి వెతికితే, ఆర్ఎస్ఎస్ భావజాలం, రాజ్యాంగ వ్యతిరేకత కనిపిస్తుందన్నారు. భారతదేశానికి పరిపాలన దిక్సూచిగా వేల సంవత్సరాలుగా ఉన్న మను స్మృతి స్థానంలో అంబేద్కర్ తీసుకొచ్చిన రాజ్యాంగం భారత పార్లమెంటు ఆమోదించటం ఆర్ఎస్ఎస్ కు సుతరాము ఇష్టం లేదన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం దళిత బహుజనులకే కాక మహిళలకు అనేక హక్కులను ప్రసాదించిందన్నారు. 1949 నవంబర్ 26 న భారత పార్లమెంట్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఆమోదించిందన్నారు. 2014 వరకూ అంబేద్కరిస్టులు నవంబర్ 26న రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని జరిపే వారని, ప్రభుత్వం రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని మాత్రమే నిర్వహిస్తూ వచ్చిందన్నారు. దళితుల డిమాండ్ మేరకు 2015 నవంబర్ 26 నుండి మోడీ ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. మనువాద మోడీ సర్కార్ అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని అధికారికంగా జరిపినంత మాత్రాన, వారు దళితవాదులు కాదన్నారు. రాజ్యాంగాన్ని మార్చడం వీలుకాకనే, 10 శాతం కూడా లేని అగ్ర కులాలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఇచ్చారన్నారు. 50 ఏళ్లపాటు రిజర్వేషన్ శాతం 50 శాతానికి మించకుండా కట్టడి చేసిన సుప్రీంకోర్టు, భారత పార్లమెంటు అగ్రకులాలకు రిజర్వేషన్లు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు నోరు మెదపలేదన్నారు. అగ్రకులాలకు రాజ్యాంగ సవరణ కోసం రాజ్యాంగ సవరణ చేసిన బిజెపి ప్రభుత్వం, దళిత బహుజనుల రిజర్వేషన్ శాతాన్ని పెరిగిన జనాభా దామాషా ప్రకారం 50 శాతానికి మించి ఇచ్చేందుకు రాజ్యాంగ సవరణ ఎందుకు చేయడం లేదని నాగేంద్ర ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ దేశమంత బలపడుతోందని, భారతీయ జనతా పార్టీ బలపడే కొద్ది, దళిత బహుజనులకు అండదండగా నిలిచిన రాజ్యాంగాన్ని బలహీనపరిచే ప్రమాదం ఉందన్నారు. దళితులు ఐక్యంగా ఉండకుండా వర్గీకరణ చిచ్చు పెట్టిన మనువాద అగ్రకుల పార్టీలు బీసీలను నోరెత్తి హక్కులను ప్రశ్నించకుండా కట్టడి చేశాయన్నారు. దళిత బహుజనులు ఆత్మగౌరవ ప్రతిఘటన పోరాటాలు నిర్మించడం ద్వారా, ఐక్యంగా ఉండడం ద్వారా మనువాదుల కుట్రలని ఎదుర్కోవచ్చున్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయకులు కాకుమాను రవి, పట్రా బంగారం, తదితరులు పాల్గొన్నారు.

# మండల రెవెన్యూ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 26)**

మండల కేంద్రమైన ఉలవపాడు తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం తహసిల్దార్ టి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ గురించి పీఠిక యొక్క విశిష్టత గురించి భారత రాజ్యాంగం ప్రపంచ రాజ్యాంగాలలో అత్యంత విశిష్టమైనదని రాజ్యాంగ వల్లనే సంక్లిష్టమైన సామాజిక సంస్కృతి కలిగిన భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నదని ఈ గొప్పతనం అంతా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ కె దక్కుతుందని ఆయన వివరించారు. తదనంతరం సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. కార్యక్రమంలో మండల తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో రైస్ మిల్లర్ల నుంచి బ్యాంకు పూచికతలు రావాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 26)**

ధాన్యం సేకరణలో రైస్ మిల్లర్ల నుంచి బ్యాంకు పూచికతలు రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. పౌర సరఫరాల శాఖ, పౌర సరఫరా సంస్థ అధికారులు, తహసిల్దార్‌లతో ఆయన హైబ్రిడ్ విధానంలో బుధవారం స్థానిక కలెక్టరేట్ లో సమావేశం నిర్వహించారు. ధాన్యం పంట కోత సమయంలో రైతులకు నష్టం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 74 రైస్ మిల్లులు ఉండగా, యజమానులంతా బ్యాంకు పూచికతలు తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉందన్నారు. రెండు లక్షల టన్నుల ధాన్యం సేకరణ నేపథ్యంలో రూ.200 కోట్లు పూచికతలు రైస్ మిల్లుల నుంచి రావాలన్నారు. ప్రతి మిల్లులో తేమ యంత్రాలు విధిగా ఉండాలన్నారు. అధికారులు చిత్తశుద్ధితో సరిగ్గా పని చేయాలన్నారు. జీతాలు తీసుకుంటున్నందుకైనా అధికారులు నిబద్ధతితో పని చేయాలని సూచించారు. ధాన్యం సేకరణలో పురోగతి లేకపోతే సహించేది లేదన్నారు. అధికారులు మరింత చురుగ్గా పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు. ధాన్యం సేకరణ సమర్ధంగా నిర్వహించడానికి ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు, టాస్క్ ఫోర్స్ కమిటీలను నియమించామన్నారు. ఈ కమిటీలలోని అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లోపాలుంటే సరిచేయాలన్నారు. సేకరణ ప్రక్రియ రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి అమీర్ బాషా, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివ పార్వతి, ఆర్డివోలు, తహసిల్దారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రాజ్యాంగం తప్పనిసరిగా చదవాలి

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 26)

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం ఒంగోలు నగరంలోని హెచ్‌సిఎం సెంటర్ వద్ద గల డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ షేక్ రియాజ్, ఎపి మాల కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ విజయ కుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసులతో కలసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మీడియాతో మాట్లాడుతూ నేడు భారతీయులంతా గర్వపడే రోజున్నారు. దేశ పౌరులకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. బ్రిటీష్ వారు మన భారత దేశాన్ని వదిలి వెళ్ళిన తరువాత మనం స్వయంగా పరిపాలన సాగించుకోవడానికి మనకంటూ ఒక రాజ్యాంగాన్ని రూపొందించుకోవడం జరిగిందన్నారు. ప్రపంచంలోనే ఉత్తమ రాజ్యాంగంగా కొనియాడబడుతున్న భారత రాజ్యాంగాన్ని బుధవారం భారత దేశ పౌరలంతా స్మరించుకోవడం జరుగుచున్నదన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నాయకత్వంలో ప్రపంచంలోని అన్ని రాజ్యాంగాలను క్షుణ్ణంగా చదివి, మన దేశంలోని సాంస్కృతిక, భాషల, తదితర వైవిధ్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని తయారు చేసుకున్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యంలో పాల్గొనడానికి రాజ్యాంగం తప్పనిసరిగా చదవాలని సూచించారు. అత్యున్నత రాజ్యాంగం యొక్క గొప్పదనం ప్రతీఒక్కరికీ తెలియాలన్న ఉద్దేశంతో నవంబరు 26న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రతీఏటా ఘనంగా నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. ప్రతీ పౌరుడు మన రాజ్యాంగం యొక్క గొప్పదనాన్ని తెలుసుకోవడమే దీని ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగానికి ఆమోదం తెలిపింది. అందుకే నవంబర్ 26న ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఎన్నో కులాలు, మతాలు కలిగిన భారత దేశంలో అందరికి సమాన హక్కులు కల్పిస్తూ భారత రాజ్యాంగాన్ని రూపొందించి, అందరికీ ప్రేరణగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎస్సి కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, నగర మున్సిపల్ కమిషనర్ వేంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే ఆదెన్న, వివిధ దళిత సంఘాల నాయకులు, ప్రతినిధులు నీలం నాగేంద్ర, బిల్లా వసంతయ్య, పెద్దిపోగు కోటేశ్వరరావు, రఘురామ్, తదితరులు పాల్గొన్నారు.







## సోలార్ విద్యుత్ వినియోగం వలన కలిగే ఆర్థిక ప్రయోజనాల పై అవగాహన కల్పించాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 26)

సోలార్ విద్యుత్ వినియోగం వలన కలిగే ఆర్థిక ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆదేశించారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం జిల్లాలో అమలవుతున్న తీరుపై బుధవారం ఆయన ప్రకాశం భవనంలోని తన ఛాంబర్లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఈ పథకం అమలవుతున్న తీరు, పురోగతిని ఏపీసిపిడిసిఎల్ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా కలెక్టర్ కు వివరించారు. నెలవారీ విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటున్న గృహాల యజమానులు సోలార్ విధానంలోకి మారెందుకు ఆసక్తి చూపుతున్నట్లు చెప్పారు. దీని పై కలెక్టర్ స్పందిస్తూ 75 నుంచి 225 యూనిట్ల నెలవారీ వినియోగం ఉన్న గృహాల యజమానులు కూడా ఈ విధానంలోకి మారేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ దిశగా వారికి అవగాహన కల్పించాలన్నారు. ఇంటి పైన సోలార్ సిస్టం ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం ఇస్తున్న రాయితీ, మిగులు విద్యుత్తును ప్రభుత్వానికి విక్రయించడం ద్వారా కలిగే ఆర్థిక ప్రయోజనాలను వారికి వివరించాలన్నారు. సొంత గృహాలు కలిగిన స్వయం సహాయక సంఘాల మహిళలపై ప్రత్యేక దృష్టి సారించి సోలార్ విధానంలోకి వారు మారేలా చూడాలన్నారు. సోలార్ పరికరాలను సరఫరా చేసే స్థానిక ఏజెన్సీలను గుర్తించాలన్నారు. ఏవైనా సాంకేతిక సమస్యలు వస్తే తక్షణమే సరి చేసేలా వీరికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చిరంజీవి, డీఆర్డీఏ పీడీ నారాయణ, ఏపీసీపీడీసీఎల్ ఈఈలు, నెడ్ క్యాప్ పీ డీ వంశీ, లీడ్ బ్యాంకు అధికారులు, సోలార్ యూనిట్ల ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.





## గంజివారి పల్లిలో రైతన్న - మీకోసం కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 26)

యర్రగొండపాలెం నియోజకవర్గం గంజివారిపల్లిలో బుధవారం జరిగిన రైతన్న–మీకోసం వారోత్సవాల కార్యక్రమంలో వైపాలెం టిడిపి ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని రైతుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వివరాలు తెలియజేసి కరపత్రాలను పంపిణీ చేశారు. రైతులతో మాట్లాడిన ఎరీక్షన్ బాబు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటుందని తెలిపారు. “అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పెట్టుబడి సాయం అందించడంతో పాటు, పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం శ్రద్ధగా పనిచేస్తోంది” అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రైతుల భరోసా కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు పంచసూత్రాలు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రోత్సాహం వంటి అంశాలను అధికారులు రైతులకు వివరించాలని ఆయన సూచించారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలనీ, పంటల మార్పిడితో భూసారం పెరిగి అధిక దిగుబడులు సాధ్యమవుతాయని రైతులకు సూచించారు. మిర్చి, పత్తి, వరి పంటలతో పాటు మొక్కజొన్న, పండ్ల తోటలు, కూరగాయల పంటలను కూడా సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, సచివాలయం సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొని గ్రామ ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. రైతన్న–మీకోసం కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వెళ్లి వ్యవసాయ సంబంధిత సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల వెంగలరెడ్డి, తోట మహేష్ నాయుడు, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## భోగనంపాడులో ఉచిత పశు వైద్య శిబిరం







(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, నవంబర్ 26)

రాష్ట్రీయ గోకుల్ మిషన్ ,రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ఒంగోలు వారి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని భోగనంపాడు గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో, డిఎల్‌డిఏ డాక్టర్ బి మురళీకృష్ణ మాట్లాడుతూ పశువులలో ఎద లక్షణాలను గుర్తించి సకాలంలో ఎద సూదులు చేసినట్లయితే పశువులలో చూడు నిలిచే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పశువులకు తలెత్తే గర్భకోస వ్యాధుల పట్ల రైతులకు అవగాహన కల్పించారు. పొన్నలూరు పశు వైద్యాధికారి డాక్టర్ జె శివరామకృష్ణ మాట్లాడుతూ పశువులకు మినీ గోకులం, 100 శాతం సబ్సిడీపై పశుగ్రాసాల పెంపకం, 50% సబ్సిడీ పై దాన, 75% సబ్సిడీతో పశుగ్రాస విత్తనాలు పంపిణీ ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పశువులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చౌటపాలెం పశు వైద్యాధికారి పి కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, గ్రామ నాయకులు డి వెంకటేశ్వర్ , పి సుబ్బారావు, శ్రీనివాసులు, బ్రహ్మారెడ్డి, సిబ్బంది, రైతుల పాల్గొన్నారు.

## బాలినేని ప్రణీత్ రెడ్డిని కలిసిన జనసేన నేత కనపర్తి మనోజ్ కుమార్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 26)

ఒంగోలులో బుధవారం మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తనయుడు, జనసేన యువ నాయకులు బాలినేని ప్రణీత్‌రెడ్డిని వారి నివాసంలో కొండపి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కనపర్తి మనోజ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు రాజకీయ విషయాల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ మండల అధ్యక్షులు ఐనాబత్తిన రాజేష్, జరుగుమల్లి మండల అధ్యక్షులు గూడా శశిభూషణ్, చనగర రాజేష్ (వల్లూరమ్మ గుడి మెంబర్), లింగంగుంట చంద్రవాస్, మేళం శ్రీనివాసులు, అత్యాల సురేష్ బాబు, పత్తిపాటి మాధవరావు, మిడసల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, నవంబర్ 26)

స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం తాసిల్దార్ వి పుల్లారావు మాట్లాడుతూ అంబేద్కర్ వంటి మహానుభావుల కృషివల్లే మన దేశానికి ప్రత్యేకమైన సమగ్రతను ప్రతిబింబించే రాజ్యాంగం లభించిందని తెలిపారు. రాజ్యాంగం ఆమోదించబడి 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించటం ప్రతి భారతీయుడికి గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శివ, సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం





(షణ్ముఖ వెలుగు, పెనుగొండ, నవంబర్ 26)

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో వున్న పెనుగొండ పట్టణాన్ని వాసవి పెనుగొండగా నామకరణం చేసి గెజిట్ విడుదల చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు కోన శ్రీనివాసరావు ధన్య వాదాలు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్యవైశ్యులకి అన్ని విధాల సహాయ, సహకారాలు అందిస్తున్నారన్నారు. అమరావతి ప్రాంతంలో పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటుకు ల్యాండ్ కేటాయించడం అభినందనీయమన్నారు. వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేద వైశ్యులను ఆదుకోవడం అభినందనీయమన్నారు. అదే విధంగా ఐవిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంట్లా రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో విజయవాడ, కృష్ణలంక ప్రాంతంలో పెనుగొండ ను వాసవి పెనుగొండగా నామకరణం చేసి గెజిట్ విడుదల చేసిన సందర్భంగా ఐవిఎఫ్ విజయవాడ అర్బన్ జిల్లా తరపున దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోటోకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్యులు, ఐవిఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జాతీయ ఐక్యత పెంపొందించేందుకు నిరంతరం కృషి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్




(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 26)
జాతీయ ఐక్యత, సమగ్రతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని విద్యార్థులు, ప్రజల్లోనూ పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం బుధవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. విద్యార్థులు, సభికులతో భారత రాజ్యాంగ పీఠిక ను కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అభివృద్ధి చెందుతున్న దేశం నడపడానికి రాజ్యాంగం ఎంతో కీలకమని కలెక్టర్ చెప్పారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, అధికారాలతోనే ప్రజలు సుభిక్షంగా ఉండేలా ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని వివరించారు. ప్రజలు సంతోషం, స్వేచ్ఛగా జీవించడానికి ప్రాథమిక హక్కులను రాజ్యాంగం కల్పించిందన్నారు. ఇతర దేశాలతో పోలిస్తే అతిపెద్ద రాజ్యాంగం కలిగిఉన్న భిన్నమైనది మన భారతదేశం అని వివరించారు. స్వేచ్ఛ, సమానత్వంతో ప్రతి పౌరుడు ముందుకు సాగాలన్నారు. రాజధాని అమరావతిలో జరుగుతున్న మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో బాపట్ల జిల్లా నుంచి విద్యార్థులు పాల్గొనడం సంతోషాదాయకమన్నారు. రాజశేఖర్ అనే విద్యార్థి ప్రొటెం స్పీకర్ గా వ్యవహరించడానికి ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. విద్యార్థి దశలో కర్ణాటక రాష్ట్రంలో జిల్లా స్థాయి మాక్ పార్లమెంట్ కు నేను ఎంపికయ్యానని తన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందుకు సాగాలన్నారు. సామాజిక స్పృహ, అవగాహన కలిగి ఉండాలన్నారు. తోటి విద్యార్థులకు రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. రాజ్యాంగం విలువలను గుర్తించి పాటించడం శుభ పరిణామమని జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం తెలిపారు. విద్యార్థులంతా దేశానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. స్వాతంత్ర్యం రాగానే దేశంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవించడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశేషంగా కృషి చేశారన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చిందన్నారు. వికసిత్త భారత్ దిశగా అడుగులు వేస్తోందని చెరుకుపల్లి మండలం జడ్పీహెచ్ఎస్ పాఠశాల పదో తరగతి విద్యార్థిని శ్రావణ ప్రియ తెలిపారు. సుస్థిరాభివృద్ధి వైపు ఆంధ్రప్రదేశ్ శరవేగంతో పయనిస్తోందన్నారు. మేకింగ్ ఇండియా లక్ష్యంతో ప్రజాస్వామ్యంలో పాలకులు పనిచేస్తున్నారని వివరించారు. బయోటెక్నాలజీ, సాంకేతిక రంగం, పారిశ్రామిక రంగాలలో అనేక మైలురాళ్లను సాధిస్తుందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో సుపరిపాలన అందిస్తూ మంచి పాలనను పాలకులు అందిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగం ఏర్పడిన తర్వాత ప్రజలకు అన్ని హక్కులు లభించాయని చిన్నగంజాం మండలం పదవకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని తుషార చెప్పారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తొలి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఆమోదించిన విషయాలను వివరించారు. అనంతరం మాక్ పార్లమెంట్ కు ఎంపికైన 10 మంది విద్యార్థులను పతకాలు, అవార్డులతో కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఉపాధ్యాయులు సాదిక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిలో మాక్ పార్లమెంట్ కు ఎంపికై అమరావతికి వెళ్లిన వారిలో పి సహస్ర, ఎన్ వెంకట సూర్య మణికంఠ, కె ధనుష్, పి మోనిష్ జోయల్, జె భాగ్యశ్రీ, ఏ రాజశేఖర్, కె జెష్న్య ఉన్నారు. అలాగే జిల్లా స్థాయిలో ఎంపిక అవార్డు పొందిన వారిలో టి కళ్యాణి, ఎం ఏబేజు, జె లీలా శ్రీ లక్ష్మి, షేక్ చాందిని, షేక్ సమీరా, జి అక్షయ, టీ చంద్రహాసిని, ఎన్ యాస్మిన్, కె గీతిక మాధురి లు ఎంపికయ్యారని డి ఈ ఓ పురుషోత్తం తెలిపారు.






## మెప్మా ప్రాజెక్ట్ సిబ్బంది పై విచారణ కమిటీ ఏర్పాటు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 26)
ఒంగోలులోని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ వారి కార్యాలయ సిబ్బంది రిసోర్స్ పర్సన్స్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, బ్యాంకర్ల ప్రమేయంతో చట్టవిరుద్ధమైన, అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని, నకిలీ గ్రూపులను సృష్టించడం ద్వారా కోట్లాది ప్రభుత్వ నిధులను దోచుకున్నారని వివిధ పత్రికల్లో ప్రచురించిన నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ఒక విచారణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీలో జాయింట్ కలెక్టర్ చైర్మన్ గాను, డిఆర్డిఎ పిడి, జిల్లా పరిషత్ సిఈఓ సభ్యులుగా ఉంటారన్నారు. ఒంగోలులోని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయ సిబ్బందిపై వచ్చిన ఆరోపణల పై ఈ కమిటీ విచారణ జరిపి రెండు వారాల్లోగా విచారణ నివేదికను సమర్పించేలా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ విచారణలో అవినీతి, నిధుల దుర్వినియోగం జరిగినట్లు నిర్ధారణ అయితే సంబంధిత వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు.

## దేశ అభివృద్ధికి పాటు పడాలి

### వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్ కుమార్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 26)
విద్యార్థులు పౌర సమాజం రాజ్యాంగంలోని అంశాలను ఆకళింపు చేసుకొని, దేశ అభివృద్ధికి పాటు పడాలని ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవం సందర్భగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భగా రాజ్యాంగ నిర్మాణం అందుకు చేసిన కృషి తదితర అంశాలపై లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. విద్యార్థులు, ప్రొఫెసర్లు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భగా విద్యార్థుల తో పీఠిక ను చదివించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ దుర్గ దేవి, ఫోరెన్సిక్ హెచ్‌వోడీ డాక్టర్ మమత, మైక్రోబయాలజీ హెచ్‌వోడీ డాక్టర్ పద్మ ప్రియా, బయో కెమిస్ట్రీ హెచ్‌వోడీ శశికళ, ఏడీ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణచంద్రరావుకు ఘన సన్మానం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 26)
అచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందిన సందర్భంగా కందిమల్ల పూర్ణచంద్రరావుకు అంజయ్య రోడ్‌లోని ఎస్ఎస్ కంప్యూటర్స్‌లో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంలో ఏపీఎల్టీ కార్యదర్శి జాన్ సామేలు మాట్లాడుతూ, "సామాన్య రైతు కుటుంబంలో పుట్టి ఉన్నత విద్యను అభ్యసించి, ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన పూర్ణచంద్రరావు ప్రేరణాత్మక వ్యక్తిత్వం" అని అభినందించారు. ఏపీఎల్టీ గౌరవ సలహాదారులు డాక్టర్ నూక తోటి రవికుమార్ మాట్లాడుతూ, "సామాజిక స్పృహతో విద్యార్థుల్లో చైతన్యం నింపుతూ, వారి జీవితాల్లో వెలుగులు నింపడంలో పూర్ణచంద్రరావు గారి పాత్ర విశేషం" అన్నారు. ఏపీఎల్టీ అధ్యక్షుడు దారా మోహన్ మాట్లాడుతూ, "కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ బోధన ద్వారా అనేకమంది విద్యార్థులను ఉన్నత స్థాయిలకు చేర్చడంలో పూర్ణచంద్రరావు సేవలు చిరస్మరణీయాలు" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఎల్టీ కార్యదర్శి బ్రహ్మయ్య మాట్లాడుతూ, సంస్థ ఎదుగుదలకు పూర్ణచంద్రరావు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి పెసరీస్ కళాశాల కరస్పాండెంట్ విజయరత్నం, న్యాయవాది రామ సుబ్బారావు, స్రవంతి ఓకేషనల్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ రీఛార్జ్, అలాగే ఏపీఎల్టీ సభ్యులు సల్మాన్, చిరంజీవి, సాయి రాజేష్, హనుమారెడ్డి, డాక్టర్ మహేష్ రాచారి తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## కార్మికులహక్కులను హరించే 4 లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలి

### సిఐటియు ఉలవపాడులో నిరసన




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 26)
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్ ల అమలుకోసం తెచ్చిన నోటిఫికేషన్ ను వెనక్కి తీసుకోవాలని సిఐటియు ఉలవపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు మధ్యాహ్నం 3గంటలకు నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు జీవీబీ కుమార్ పాల్గొని మాట్లాడారు. 2020లో కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసేవిధంగా 29 కార్మిక చట్టాలు రద్దుచేసి 4 లేబర్ కోడ్ లను తెచ్చిందన్నారు. ఈ చట్టాలు నవంబర్ 21వ తేదీ నుంచి అమల్లోకి వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ చట్టాలు అమలైతే ప్రస్తుతం ఉన్న కార్మికుల హక్కులన్నీ హరించుకు పోతాయన్నారు. ఈ కోడ్ లలో కార్మికులను 8నుండి 13 గంటలు పనిచేయాలనే నిబంధన ఉందని అన్నారు. మహిళలు రాత్రి వేళల్లో కూడా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. కనీస వేతనాలు నిర్ణయించుకునే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు వదిలేసిందని తెలిపారు. కార్మిక సమస్యలపై పోరాడే హక్కు,సమ్మె చేసేహక్కులు రద్దవుతాయని తెలిపారు. గతంలో8 గంటల పని దినం కోసం పోరాడి సాధించుకున్నామని తెలిపారు. లేబర్ కోడ్లు అమలు అయితే కార్మికులకు ఉన్నహక్కులు హరించుకుపోయి, పని భారం పెరుగుతుందని అన్నారు.కాబట్టి కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే ఆందోళనకు పూనుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఉలవపాడు మండల కో కన్వీనర్ సిహెచ్ ఇందిరావతి, మండల కోశాధికారి నాళం. శ్రీదేవి, సహాయ కార్యదర్శి వాకా. లతా రెడ్డి, నాయకులు జే. వసంత, మహిత, సుజాత, సీతారావమ్మ, తిరుపతమ్మ, సుశీల తదితరులు నాయకత్వం వహించారు.

## జడ్పీహెచ్ఎస్ భీమవరంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 26)
మండల పరిధిలోని భీమవరం జడ్పీ హైస్కూల్ నందు బుధవారం 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరవనీయులు బండి సుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పాఠశాలలో ప్రత్యేకంగా నిర్వహించిన సభకార్య క్రమానికి ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు అధ్యక్షత వహించారు భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ డ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం విద్యార్థులచే భారత రాజ్యాంగ పీఠికను చెప్పించారు అనంతరం ఉపాధ్యాయులుతమ ప్రసంగాలలో భారత రాజ్యాంగం గురించి పీఠిక యొక్క విశిష్టతను గురించి వివరించారు ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ రాజ్యాంగాలలో అత్యంత విశిష్టమైనదని రాజ్యాంగం వల్లనే సంక్లిష్టమైన సామాజిక సంస్కృతి కలిగిన భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నదని ఈ గొప్పతనం అంతా భారత రాజ్యాంగ నిర్మాత దర్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కె దక్కుతుందని ప్రపంచ పటంలో భారతదేశం ఉన్నంతకాలం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఈ దేశం రుణపడి ఉంటుందని చెబుతూ విద్యార్థులు ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ను స్ఫూర్తి ప్రదాతగా భావించి ఉన్నతమైన చదువులు చదువుకొని ఈ దేశ అభివృద్ధిలో మీరు కీలక పాత్ర నిర్వహించాలని విద్యార్థులకు ఉద్భవించారు. అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవం పై నిర్వహించిన ఎస్సే రైటింగ్ డిబేటింగ్ విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్లాస్టిక్ భూతం పై ప్రదర్శించిన స్కిట్ విద్యార్థులను ఉపాధ్యాయులను ఆలోచింపజేసే విధంగా ఉంది. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేయడంతో కార్యక్రమం ముగిసింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివరావు అంకయ్య శ్రీధర్ మస్తాన్ వలి హేమలత మేడం సుబ్బారావు మరియు సిబ్బంది హనుమంతరావు బుజ్జయ్య పాల్గొనగా కార్యక్రమంలో మేడికొండ భాస్కరరావు పర్యవేక్షించారు.






## జార్జి ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 26)
స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ ఆధ్వర్యంలో నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ ఖాసిం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు ,డీన్ డాక్టర్ మస్తానయ్య భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సయ్యద్ ఖాసిం తమ సందేశంలో భారతదేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకుంటూ దేశ ప్రజలందరికి "రాజ్యాంగ దినోత్సవ" శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ లో విజేత లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ ఖాసిం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, వివిధ విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ పీవో సురేష్ కుమార్, ఎన్‌సీసీ ఏఎన్‌వో కెప్టెన్ అనిల్ అధ్యాపక అధ్యపకేతర సిబ్బందితోపాటు, ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు, ఎన్‌సీసీ క్యాడెట్స్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా మృదుల చౌదరి పుట్టినరోజు వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, నవంబర్ 26)
మండలంలోని పెద వెంకన్నపాలెం గ్రామంలో బుధవారం తుమాటి బ్రహ్మయ్య ప్రశాంతి కూతురు మృదుల చౌదరి పుట్టినరోజు సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ మాట్లాడుతూ మృదుల పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు భోజన సౌకర్యం కల్పించడం ఎంతో అభినందనీయమని మృదుల చౌదరి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తుమాటి చిన్నప నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని రూపొందించడం గొప్ప విషయం

**జిజిహెచ్ సూపరెంటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 26)
దేశాన్ని ఐక్యంగా ఉంచడం లోనూ, 75 ఏళ్ళు అయినా ఇప్పటి ప్రజల అవసరాలు, ప్రయోజనాలు సరిపోయేలా రాజ్యాంగాన్ని రూపొందించడం గొప్ప విషయం అని జిజిహెచ్ సూపరెంటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు అన్నారు. జిజిహెచ్ ఒంగోలులో రాజ్యాంగ దినోత్సవం సందర్భగా పలు కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా సూపరెంటెండెంట్ మాట్లాడుతూ ఒక ఓటు ఒక విలువ అంశం భారత ప్రజాస్వామ్యంలో గొప్ప విషయమన్నారు. అంబేద్కర్‌కు నివాళి అర్పించిన అనంతరం విద్యార్థులు సిబ్బంది చేత అయన పీఠికను చదివించారు. అనంతరం విద్యార్థులు పలు లఘు నాటికను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటిండెంట్ డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ తిరుపతిరెడ్డి, డాక్టర్ ఏడుకొండలరావు, సీఎస్ఆర్ఎంవో డాక్టర్ మాధవీలత, డాక్టర్ బాలాజీ నాయక్, నర్సింగ్ సూపరింటిండెంట్ ధనలక్ష్మి, నర్సింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం అంటే పుస్తకం కాదు



(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 26)
రాజ్యాంగం అంటే కేవలం ఒక పుస్తకం మాత్రమే కాదని, భరత జాతి మస్తకమని,భారతీయులను నడిపించే ఇంధనమని ఎంఈవో టి అబ్దుల్ సత్తార్ వ్యాఖ్యానించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ సంబరాలను స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ హక్కులు, స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల సమాహారమే భారత రాజ్యాంగమని, రాజ్యాంగం ద్వారా మనం ప్రత్యేక భద్రతను పొందగలిగామని, రాజ్యాంగం అమలు ద్వారా ఏటా నవంబర్ 26వ తేదీని రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకోవడం మన రాజ్యాంగ విశిష్టతను వివరిస్తుందంటూ రాజ్యాంగం గొప్పదనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలిచిన విజేతలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ 2 శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోరాటం నుండి ప్రగతి వరకు

# రైతు ధుమ్మల వనిత విజయగాథ







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 26)
జిల్లాలోని నాగులుప్పలపాడు మండలానికి చెందిన పోతవరం గ్రామం రైతురాలు ధుమ్మల వనిత (వయస్సు 40 సంవత్సరాలు), ప్రకృతి వ్యవసాయంలో చేసిన ప్రయాణం ఓ సహనానికి, పట్టుదలకు , మార్పుకు చిహ్నంగా నిలిచింది. 2021 సంవత్సరంలో నాగులుప్పలపాడు మండలానికి చెందిన పోతవరం గ్రామం రైతురాలు ధుమ్మల వనిత తన 2.20 ఎకరాల వర్షాధార భూమిలో ప్రకృతి వ్యవసాయం ప్రారంభించారు. అప్పటి వరకు రసాయనిక వ్యవసాయం చేస్తూ జీవనాధారాన్ని కొనసాగించారు. అదే సంవత్సరంలో రైతు ఎస్. శ్రీనివాస రెడ్డి గారి ప్రోత్సాహంతో ప్రకృతి వ్యవసాయంలో అడుగు పెట్టారు. కానీ మొదటి పంటలో దిగుబడి తక్కువగా రావడం వలన నిరాశ చెంది, తాత్కాలికంగా ప్రకృతి వ్యవసాయం నిలిపివేశారు. అయితే ఆరునెలల తరువాత యూనిట్ ఇన్‌ఛార్జ్ శ్రీరామ్ ఆమెను మరల కలసి ప్రోత్సహించి, పంటలో పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆయన మాటపై విశ్వాసం ఉంచి, వనిత అర్ధ ఎకరాలో మిర్చి పంటను ప్రకృతి పద్ధతిలో సాగు చేశారు. సీడ్ టు సీడ్ మార్గదర్శకత్వం , క్రమం తప్పని పర్యవేక్షణతో, ఆమె కేవలం 0.50 ఎకరాలో 20 క్వింటాళ్ల మిర్చి దిగుబడి సాధించారు. ఇది ఆమె జీవితాన్ని మార్చేసిన ఘట్టమైంది. ఆ విజయానంతరం ఆమె తన మొత్తం 2.20 ఎకరాల భూమిని పూర్తిగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలోకి మార్చారు. 2025 ఖరీఫ్ సీజన్‌లో ఆమె ఒక ఎకరాలో రెడ్‌గ్రామ్ (కంది) ప్రధాన పంటగా, మొక్కజొన్నను అనుబంధ పంటగా మరియు బీరకాయ, దోసకాయ, బెండకాయ, చుక్కుడు, ఆముదం, సూర్యకాంతి, ముల్లంగి వంటి జీవ వైవిధ్య పంటలను సాగు చేస్తున్నారు. 2025 ఖరీఫ్ సీజన్‌లో మెంథో తుఫాన్ వలన చాలా మంది రైతుల పంటలు దెబ్బతిన్నప్పటికీ, వనిత గారి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు వల్ల ఆమె పొలం రక్షితమైంది. ఇతర రైతులు నష్టపోయిన చోట, వనిత గారు ప్రతీ పంట నుండి కొంత ఆదాయం పొందుతూ సీజన్‌ను విజయవంతంగా కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు ఆమె మొత్తం ఆదాయం రు.53,460, ఖర్చు రు.8,500, బీసీ రేషియో 6.29, అంటే ప్రతీ రూపాయి పెట్టుబడికి 6.29 రూపాయల లాభం వచ్చినట్లుగా ఉంది. ఇది ప్రకృతి వ్యవసాయ పద్ధతుల బలం మరియు స్థిరత్వాన్ని స్పష్టంగా చూపిస్తుంది.

**మార్పు –ఆత్మవిశ్వాసం, ధైర్యానికి ప్రతీక :**
మొదటి ప్రయత్నంలో నిరాశను ఎదుర్కొని, తర్వాతి సారి అద్భుత విజయాన్ని సాధించిన వనిత ఇప్పుడు గ్రామంలో ఆదర్శ రైతురాలిగా నిలిచారు. ప్రకృతి వ్యవసాయంతో ఆమె ఖర్చులు తగ్గి, పంటల వైవిధ్యం పెరిగి, ఆర్థికంగా బలపడింది. ప్రతి పంట చక్రంతో ఆమె మరింత నమ్మకంగా, స్వావలంబనగా మారుతున్నారు. తన అనుభవం, విజయం ద్వారా వనిత గారు ఇప్పుడు తన మహిళా సంఘం మరియు గ్రామ సమాఖ్యలోని ఇతర రైతురాళ్లకు ప్రేరణగా నిలుస్తున్నారు. ఆమె ప్రయాణం చెబుతున్న సత్యం ఏంటంటే ు సరైన మార్గదర్శకత్వం, పట్టుదల, సహనం ఉంటే ప్రకృతి వ్యవసాయం కేవలం ఒక పద్ధతి కాదు అది ఒక సాధికారత ఉద్యమం.

## భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శి పుల్లలచెరువులో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, నవంబర్ 26)
భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పుల్లలచెరువు మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో జరిగిన వేడుకలు శోభాయమానంగా సాగాయి. ఉదయం అధికారులు కలిసి రాజ్యంగా పీటిక శిలాఫలకాన్ని ఆవిష్కరించడం ద్వారా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. హాజరైన సిబ్బంది, విద్యార్థులు, అధికారులు ప్రతిజ్ఞ చేసి రాజ్యాంగ విలువలను కాపాడేందుకు తమ సంకల్పాన్ని వ్యక్తపరిచారు. కేజీబీవీ పాఠశాలలో కూడా విద్యార్థుల్లో రాజ్యాంగంపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు, దేశ ప్రజలకు దిశానిర్దేశం చేసే మార్గదర్శిక అంటూ తెలిపారు. సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సహోదరత్వం వంటి విలువలను పాటించడం ద్వారా మాత్రమే సమాజం నిజమైన పురోగతిని సాధిస్తుందని అన్నారు. విద్య ద్వారా రాజ్యాంగ విలువలు పునాది స్థాయిలో వ్యాపిస్తాయని, యువత లోపలి సామర్థ్యాన్ని వెలికితీసేది కూడా విద్యేనని పేర్కొన్నారు. రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ చూపిన మార్గం మనందరికీ శాశ్వత ప్రేరణ అని అధికారులు అభిప్రాయపడ్డారు. రాజ్యాంగం హక్కుల ద్వారాను ప్రతి ఒక్కరికీ అన్ని ఫలాలు అందుతున్నాయని వారు తెలిపారు.కార్యక్రమంలో డీఎల్‌డీవో బాలునాయాక్, ఎంపీడీవో వి.సంజీవరావు, డిప్యూటీ ఎంపీడీవో హనుమంతరావు, విద్యాశాఖ అధికారులు భాస్కరరావు, ఇందిరా ప్రసాద్, ఎపివో మోషే, ఎఓ మరియదాసు, ఉపాధిహామీ సిబ్బంది, కేజీబీవీ సాధన పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామస్థులు భారీగా పాల్గొన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానిక ప్రజల్లో రాజ్యాంగంపై అవగాహనను మరింత పెంచి, ప్రజాస్వామ్య విలువల బలపాటుకు దోహద పడిందని వారు తెలిపారు.





## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పెద్దారవీడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థి ఎంపిక



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 26)
పెద్దారవీడు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయురాలు యం.కనకదుర్గ తెలిపారు. తమ పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థి మేకల రూపస్ మండల, డివిజన్, జిల్లా స్థాయి పోటీలలో రాణించి రాష్ట్రస్థాయికి ఎంపిక అవ్వడం గర్వకారణమని తెలుపుతూ, హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి పోటీలలో రాణించి విజయునిగా నిలిచి మెడల్ సాధించి పాఠశాలకు ఘనతను తీసుకురావాలని విద్యార్థి రూపస్’ను ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థిని, విద్యార్థులు ఆకాంక్షించారు.

## రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 26)
రైతన్నకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పెద్దనాగులవరం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతన్న మీకోసం కార్యక్రమంలో బుధవారం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సలహాలు సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ప్రణాళికాబద్ధంగా పంటలను సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉందని తెలిపారు. ఖరీఫ్, రబీ సీజన్ లలో నేల స్వభావాన్ని బట్టి రైతన్న లు ఏ ఏ పంటలను సాగు చేసుకోవాలనే అంశాలపై అధికారులు ఇస్తున్న సలహాలు సూచనలను పాటించాలని తెలిపారు. రైతన్నలకు ఎన్డీఏ ప్రభుత్వం అందిస్తున్న సేవలను, రాయితీ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# లేబర్ కోడ్లు - నల్ల చట్టాలు ఉపసంహరించే వరకు ఉద్యమం తప్పదు

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను దునుమాడిన నేతలు**
**ఫాసిస్ట్ పాలకుల విధానాలకు మరో ఐక్య పోరాటం**
**నల్ల చట్టాలను నిరసిస్తూ బైకు ర్యాలీ**
**సంయుక్త కిసాన్ మోర్చా- ట్రేడ్ యూనియన్ల పిలుపు**







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 26)

ఉద్యోగ, కార్మిక, కర్షకుల శ్రమను కార్పొరేట్ కంపెనీలకు దోపిడీ చేస్తున్న ఫాసిస్ట్ పాలకుల విధానాలకు మరో ఐక్య పోరాటం చేపట్టాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలు - నాలుగు లేబర్ కోడ్లు కు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా - ట్రేడ్ యూనియన్ల దేశ వ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం నాడు ఒంగోలు లో బైక్ ర్యాలీ - నిరసన ప్రదర్శన చేపట్టారు. సంయుక్త కిసాన్ మోర్చా, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం (ఎల్ బిజి భవన్) ఎపి రైతుసంఘం (మల్లయ్య లింగం భవన్) సిఐటియు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం, సిఐటియు,ఎఐటియుసి, ఐఎఫ్ టియు, వ్యవసాయ కార్మికసంఘం జెఎసి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ సేల్స్ రీప్రజెంటెవ్స్ యూనియన్ మద్దత్తు ప్రకటించింది. బైక్ ర్యాలీ ఫ్లై ఓవర్ వంతెన, ఆర్ టిసి బస్టాండ్, తులసిరామ్, అద్దంకి బస్టాండ్, పాతమార్కెట్, మస్తాన్ దర్గా, కొత్తపట్నం బస్టాండ్, ఎబిఎం కాలేజీ చర్చి సెంటర్ మీదుగా కలెక్టరేట్ వద్దకు చేరుకుంది. అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు,ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం (ఎల్ బిజి భవన్) జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకటరావు, ఎపి రైతుసంఘం (మల్లయ్య లింగం భవన్) జిల్లా అధ్యక్షులు వి హనుమారెడ్డి అధ్యక్షవర్గంగా వ్యవహరించిన ఈ కార్యక్రమం లో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు మాట్లాడుతూ అయిదేళ్ల క్రితం కేంద్రం సంయుక్త కిసాన్ మోర్చాకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వెనక్కి తగ్గిందని ఆరోపణలు చేశారు. పంటల మద్దతు ధరలకు చట్టపరమైన హామీ ఇవ్వకపోగా, రద్దయిన మూడు నల్ల చట్టాలకంటే ప్రమాదకరమైన విధానాలు రూపొందించిందని దునుమాడారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే విధంగా మార్కెట్ సంస్కరణలను ప్రకటించిందని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కూడా కేంద్ర విధానాలను అమలు పరచడంలో ముందు పీఠిన ఉంటుందని ధ్వజమెత్తారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నయవంచన పాలనకు ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పమిడి వెంకటరావు, కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికులను కార్పొరేట్ కంపెనీలకు బానిసలుగా మలచే నాలుగు లేబర్ కోడ్లు అత్యంత ప్రమాద కరమన్నారు. కేంద్రం రూపొందించిన లేబర్ కోడ్లు రద్దు అయ్యేంత వరకు ఉద్యమం చేపట్టాలన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆందోళన నేపథ్యంలో కేంద్రం రాత పూర్వక హామీలు నెరవేర్చక పోగా రైతాంగాన్ని మరింత దెబ్బ తీసేవిధంగా చట్టాలు రూపొందించడం దుర్మార్గం అన్నారు.వ్యవసాయ ఉత్పత్తులకు ధర లభించకపోవడం, రైతాంగానికి శరాఘాతమైన విధానాలు రద్దు పరచే వరకు కార్మికులు వ్యవసాయ కార్మికులు రైతాంగం ఐక్యంగా బలమైన ఉద్యమం చేపట్టక తప్పదని స్పష్టం చేశారు. రైతు కూలి సంఘ రాష్ట్ర నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో 5 లక్షలమంది ఆత్మహత్యలకు పాల్పడిన తరుణంలో రైతాంగ సమస్యల, గిట్టుబాటు ధర కోసం సంయుక్త కిసాన్ మోర్చా నేటికీ ఉద్యమం కొనసాగిస్తున్నా గుడ్డి ప్రభుత్వం కళ్ళు తెరవ లేదని దునుమాడారు. రాజ్యాంగ పరిరక్షణ దినం స్ఫూర్తితో కార్మిక చట్టాల అమలుకు పోరాడాలన్నారు. కార్మికుల హక్కులను హరించే చట్టాలు అమలు చేయడం అత్యంత హేయమన్నారు. ఎపి రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ లలిత కుమారి మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు రాయితీ ఇస్తున్న ప్రభుత్వాలు దేశానికీ అన్నం పెట్టే రైతుకు పంట రాయితీ ఇవ్వకపోవడం శోచనీయం అన్నారు. అంతే గాకుండా లక్షలకోట్ల విలువైన భూములు పరిశ్రమల పేరుతో లక్షలాది ఎకరాలు భూములు కార్పొరేట్ కంపెనీలకు కట్టాబేడుతున్నారని ధ్వజమెత్తారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలు స్థానే నాలుగు లేబర్ కోడ్లు అమలు పేరున 40 కోట్ల కార్మికుల నుదుటిపై మరణ శాసనం లిఖించారని ధ్వజమెత్తారు. ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్ అమల్లోకి రావడంతో 300 మంది వరకు ఉద్యోగులు ఉన్న సంస్థలు కార్మికులను ప్రభుత్వ అనుమతి లేకుండానే తొలగించే స్వేచ్ఛ పొందు తాయన్నారు. దీంతో వేలాదిమంది ఉద్యోగాలు ప్రమాదంలో పడతాయని, సమ్మె హక్కులను అడ్డుకునే విధంగా 14 రోజుల నోటీసు వ్యవధిని 60 రోజులకు పెంచడం, యూనియన్ గుర్తింపు కోసం 51% సభ్యత్వం షరతు విధించడం కార్మిక ఉద్యమాలను బలహీన పరచే యత్నమని దునుమాడారు. వి హనుమారెడ్డి మాట్లాడుతూ రైతుల ఆత్మహత్యలు నిరోదిస్తామని రాత పూర్వక హామీ ఇచ్చిన మోడీ డాక్టర్ స్వామినాధన్ కమిటీ సిఫార్సులు అమలు చేయలేమని సుప్రీం కోర్టులో అఫిడవిట్ వేయడం సిగ్గుచేటని విమర్శించారు. రైతు సంఘ జిల్లా అధ్యక్షులు జుజ్జూరు జయంతి బాబు మాట్లాడుతూ రైతంగాన్ని దిగజార్చే విధంగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని దుయ్యబట్టారు. ఏ పంటసాగు చేయాలి, ఏ పంట సాగు చేస్తే తక్కువ నష్టంతో బయట పడొచ్చనే మీమాంసలో ప్రభుత్వాలు నెట్టాయని ఆరోపించారు. రైతులను వ్యవసాయం నుంచి దూరం చేసే కుట్రగా పేర్కొన్నారు.అటవీ సంపద, ఖనిజ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు మావోయిస్టులు, అర్బన్ నక్స్ లైట్ల పేరుతో హతమారుస్తున్నారని ధ్వజమెత్తారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, ఎఐఎఫ్ టియు జిల్లా కార్యదర్శి ఎంఎస్ సాయి మాట్లాడుతూ ప్రభుత్వ రంగాలలో ఉద్యోగ నియామకాలు చేపట్టకుండా కాల్ డ్యూటీ పేరుతో శ్రమ దోపిడీకి తెర లేపినట్లు ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ భూములు పరిశ్రమల పేరున ఈ పాటికే సుమారు 50వేల ఎకరాల ప్రభుత్వ భూములు కార్పొరేట్ యజమానులకు కట్ట బెట్టారని, భూములపై ఆధార పడి జీవించే చిన్న సన్నకారు రైతులు, కూలీల పని అత్యంత దయనీయంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యవసాయ నల్ల చట్టాలు ఉపసంహరించే వరకు, లేబర్ కోడ్లు రద్దు పరచే వరకు కార్మిక, కర్షక, శ్రామిక ఐక్య పోరాటం చేపట్టాలని పలువురు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివికొండారెడ్డి, జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పి కల్పన, సిఐటియు నాయకులు చీకటి శ్రీనివాసరావు, జి రమేష్, టి మహేష్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి బాలకోటయ్య, మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్రకార్యవర్గ సభ్యులు సిహెచ్ చిరంజీవి, ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ రాంబాబు, జి శేషయ్య, పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ రాజశేఖర్, రైతుకూలి సంఘనాయకులు, కోటేశ్వరరావు, పద్మ, ఎఐటియుసి నాయకులు శ్రీరాం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగమే ఈ దేశానికి వజ్రాయుధం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 26)



రాజ్యాంగమే ఈ దేశానికి వజ్రాయుధం అని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి అన్నారు. మంగళవారం ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో నిర్వహించిన టువంటి సభలో మాట్లాడుతూ భారత రాజ్యాంగం అత్యున్నతమైనదని, ఈ రాజ్యాంగ పీఠిక సవరించలేనిదని, స్వేచ్ఛ, సమానత్వము, సౌభ్రాతృత్వము ఈ దేశంలో రూల్ ఆఫ్ లా అమలవుతుందన్నారు. రాజ్యాంగం లోని శాసన నిర్మాణ శాఖ కార్యనిర్వాహక శాఖ స్వతంత్ర ప్రతిపత్తి కలిగినటువంటి న్యాయశాఖ పరస్పర ఆధారితలే గాని కలిసి పనిచేయవని పేర్కొన్నారు. ఈ దేశ పాలన వ్యవస్థ గొప్పదని పేర్కొన్నారు. విశిష్ట అతిథి సిఈఓ సెక్రటరీ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ దేవకుమార్ మాట్లాడుతూ ప్రాథమిక హక్కులు ఆదేశిక సూత్రాలు స్వామివాదము లౌకిక స్వాతంత్ర్య ఎన్నిక వ్యవస్థ మొదలగు అమూల్యమైన అంశాలు భారత రాజ్యాంగంలో ఇమిడి ఉన్నాయని రాజ్యాంగమే ఈ దేశానికి శిరోదర్యమని పేర్కొన్నారు. విద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలామణి మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క మౌలిక సూత్రాలు రాజ్యాంగ స్ఫూర్తి ప్రపంచ దేశాలకు ఆదర్శమని స్త్రీల హక్కుల గురించి ఆర్థిక సమానత్వం గురించి ఇండియాలో ఉన్న ఆదర్శవంతమైనదని రాజ్యాంగము ఆర్థిక సామాజిక దోపిడీని నిర్మూలించుటకు ఒక వేదిక అని కొనియాడారు. విశ్వవిద్యాలయ కంట్రోల్ అఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ ఏ భారతీదేవి రాజ్యాంగ ప్రవేశిక పీఠికను విశ్వవిద్యాలయ విద్యార్థిని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. విశ్వవిద్యాలయ ఎన్ఎస్-ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ భారతదేశ వైవిధ్యమైన పరిస్థితులను ఎదుర్కొంటుందని భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించాలన్నరు. సంపన్నులు అధిక సంపన్నులుగాను పేదలు మరింత పేదరికంతోను అల్లాడుతున్నారని ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని పేర్కొన్నారు.

## రానున్న ఐదేళ్లలో రైతే రాజు

**టిడిపి రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మువ్వా రంగ సాయి యాదవ్**



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 26)

రానున్న ఐదేళ్లలో రైతే, రాజును చేసేవిధంగా ప్రభుత్వం కార్యచరణ రూపొందిస్తుందని ఉమ్మన పల్లి టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు, టిడిపి రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మువ్వా రంగ సాయి యాదవ్ తెలిపారు. మండలంలోని ఉమ్మన పల్లి గ్రామంలో జరుగుతున్న రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహరెడ్డి ఆదేశాల మేరకు ఆయన పాల్గొని రైతు సేవ కేంద్రం సిబ్బంది తో కలిసి ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, పెట్టుబడిసాయం తదితర అంశాలపై రైతులకు వివరించి రైతన్నా మీకోసం పాంప్లెట్ పేపర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, రైతులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో మాజి ఎమ్మెల్యే అన్నా



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌చార్జి, నవంబర్ 26)

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మార్కాపురం మండలం మాల్యవంతునిపాడు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు పాల్గొన్నారు. కోటి సంతకాల ప్రజా ఉద్యమం ఈ ప్రభుత్వానికి కనువిప్పు కావాలన్నారు.

## ఇబ్బందులు లేకుండా ఉండేందుకు స్వామిత్వ డాక్యుమెంట్లు అందజేత



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 26)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వామిత్వ గ్రామసభలో భాగంగా మంగళవారం మండలంలోని ప్రగల్లపాడు గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి శ్రీనివాస్, పంచాయతీ అభివృద్ధి అధికారి కోటిరెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కాశిరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఇంటి స్థలానికి, ఇంటికి కొలతలు వేసి ఆ కొలతల ప్రకారం మీకు సమాచారం ఇచ్చి మీ సమక్షంలో స్వామిత్వకు సంబంధించిన డాక్యుమెంట్లు అందజేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. దీంతో భవిష్యత్తులో రిజిస్ట్రేషన్‌లో గాని ఎలాంటి అనువంశిక స్థిరాస్తుల మార్పిడి విషయంలో గాని ఇబ్బందులు ప్రజలకు తలెత్తకుండా చేయాలని ప్రభుత్వ సంకల్పం అన్నారు. ఈ స్వామిత్వ గ్రామసభకు ప్రగల్లపాడు, బోయిద గుంపుల రెవిన్యూ గ్రామాలను ఎంపిక చేశారన్నారు. మొదటి దశగా ఈ రెండు రెవిన్యూ గ్రామాలలో పూర్తిస్థాయి అసెస్మెంట్లని సర్వే చేసి లబ్ధిదారుల సమక్షంలో కొలతలు వేసి వారి సమక్షంలో ప్రభుత్వం నిర్దేశించిన డాక్యుమెంట్లను అందిస్తారన్నారు. కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# జన్మదినం సందర్భంగా రహదారికి అడ్డుగా ఉన్న చిల్లచెట్లు తొలగించిన ఉపాధ్యాయుడు





(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, నవంబర్ 26)

మండల కేంద్రం నుండి మార్కాపురం పట్టణానికి వెళ్లే ప్రధాన రహదారిపై ప్రయాణికులకు రాకపోకలు కష్టతరంగా మారిన తరుణంలో, తర్లుపాడు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు, సామాజిక సేవా వ్యక్తి కశెట్టి జగన్ మంచి మనసు చాటుకున్నారు. రహదారికి ఇరువైపులా చిల్ల చెట్లు పెరిగిపోవడం వల్ల వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ అడ్డంకుల వల్ల ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని గుర్తించిన జగన్, వెంటనే సమస్య పరిష్కారానికి నడుం కట్టారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని, బుధవారం నాడు ఎటువంటి ప్రభుత్వ నిధులపై ఆధారపడకుండా, సొంత ఖర్చులతో రోడ్డుకు అడ్డుగా పెరిగిన చిల్ల చెట్లను తొలగించే కార్యక్రమాన్ని కశెట్టి జగన్ చేపట్టారు. రహదారిపై ఉన్న చెట్లను పూర్తిగా తొలగించడంతో, వాహనదారులకు రోడ్డు స్పష్టంగా, విశాలంగా కనిపించింది. చిల్ల చెట్లు తొలగించడంతో ఇకపై ప్రమాదాలు జరిగే అవకాశం తగ్గుతుందని ప్రజలు భావిస్తున్నారు. కశెట్టి జగన్ కేవలం ఉపాధ్యాయుడిగా మాత్రమే కాకుండా, అనేక సామాజిక సేవా కార్యక్రమాలలో తనదైన శైలిలో పాల్గొంటూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. చెట్లను తొలగించడం ద్వారా ప్రధాన రహదారిని సురక్షితంగా మార్చినందుకు ప్రజలు, ముఖ్యంగా నిత్యం ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, కశెట్టి జగన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన చేపట్టిన ఈ మంచి పని ఇతరులకు ఆదర్శప్రాయమని స్థానికులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జగన్నాథపురం గ్రామ సర్పంచ్ వెంకట రెడ్డి, ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ తంగిరాల అనీల్, ఉపాధ్యాయుని అనూష పాల్గొన్నారు.





# నేడు చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, నవంబర్ 26)

ఈ నెల 27వ తేదీ సాయంత్రం 4.గంటలకు తర్లుపాడు మండల హెడ్ క్వార్టర్ లో మార్కాపురం జిల్లాగా ప్రకటించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం ఉన్నది. కావున ఈ యొక్క కార్యక్రమానికి తర్లుపాడు మండలం తెలుగుదేశం పార్టీ, నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని తెలుగుదేశం పార్టీ తర్లుపాడు మండలం అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి కోరారు.

# పొదిలి సీఐ, ఎస్సైలను సన్మానించిన పొదిలి ఎంఆర్‌పీఎస్ నాయకులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 26)

పొదిలి సీఐ రాజేష్ కుమార్, ఎస్ఐ వేమనలను పొదిలి మండల ఎంఆర్పిఎస్ నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండల క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ముక్కర కిరణ్, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు వేల్పుల చైతన్య, ఎంఆర్పిఎస్ నాయకులు వేల్పుల సురేష్, బూదాల బెంజమెన్, తంగిరాల ఆఫీరస్, కొమ్ము శామ్యూల్, కరాటపు అశోక్, గజ్జ బాబు, పందిటి ఏసేబు, గంగవరపు నాగులు, వి దిలీప్, జి అంతోని, జి ఆరోను, వి జోసెఫ్, వి ఎలీషా, వి మోష, వి సైమన్ రాజ్ పాల్గొన్నారు.

# ఘనంగా మాగుంట సుబ్బరామన్న జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 26)

ఒంగోలులో బుధవారం స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి 78వ జయంతి వేడుకలు మాగుంట అభిమానులు ఘనంగా నిర్వహించినారు. ఉదయం రాంనగర్ 2వ లైనులోని మాగుంట కార్యాలయంలో స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి చిత్ర పటానికి పుష్పమాలంకరణ, కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వచించిన పిదప అభిలాష్ హోటల్ సెంటర్ వద్ద, రైల్వే స్టేషన్ రోడ్డులో స్టేట్ బాంక్ వద్ద , అద్దంకి బస్సు స్టాండు సెంటర్‌లో నున్న స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి విగ్రహాలకు పుష్పమాలంకరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సుబ్బరామన్న మనవడు మాగుంట సుబ్బరాంబాబు, బెజవాడ సురేష్ రెడ్డి, పిడిసిసి బ్యాంకు చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ గంగాడ సుజాతా, డి.సి.యం.ఎస్. మాజీ అధ్యక్షులు బెల్లం సత్యనారాయణ, ఒంగోలు సూపర్ బజార్ మాజీ చైర్మన్ తాతా ప్రసాద్, కండె శ్రీనివాసరావు, పసుపులేటి శ్రీనివాసరావు, చింతపల్లి గోపి, పాలపర్తి శీనారెడ్డి, ఇడమకంటి మల్లికార్జునరెడ్డి, గొలగమూడి వెంకటేశ్వర్లు, అయినాబత్తిన కిట్టు , సయ్యద్ ఇస్మాయిల్, గొర్రెపాటి శ్రీనివాసరావు, చుండి శ్యాం, ఆత్మకూరి బ్రహ్మయ్య, కాకుమాను సాగర్, కొర్రపాటి శ్రీనివాసరావు, విసి రెడ్డి, కాశిరెడ్డి, గురుబ్రహ్మం, బలగాని కోటేశ్వరరావు, గాంధి పబ్లిక్ స్కూల్ శ్రీనివాసరెడ్డి, గోగినేని నరసింహులు, మారం సుబ్బారెడ్డి, ఏనుగుల సురేష్, కత్తుల శివసంకర్, షేక్ అన్వర్ బాషా, వీరవల్లి వీరశేఖర్, అంబటి వెంకటేశ్వరరెడ్డి, డీలరు వెంకటేశ్వర్లు , కుమారి అనిలాకుమారి, పాకనాటి శ్రీలక్ష్మి, సీతమ్మ, తదితరులు పాల్గొన్నారు.



